


సంచలన వార్తలకు
# నేడు
TELUGU DAILY



మళ్లీ పెరిగిన బంగారం ధర.. 08

ఆదివారం | 30.11.2025 | సంపుటి : 3 | సంచిక :213 | పేజీలు : 8 | వెల : 2/- | www.nedudailynews.com

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



హైదరాబాద్, నవంబరు 29 : గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం -మిగతా 2 లో..



## తెలంగాణలో రాజకీయ కోలాహలం

**ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు**

హైదరాబాద్, నవంబరు 29 :తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు జ -మిగతా 2 లో..

## తెలంగాణకు మొదట్నుంచీ కాంగ్రెస్ విలన్

కేసీఆర్ పేరు లేకుండా రేవంత్‌రెడ్డి ఒక్క ప్రసంగమైనా చేశారా

కేసీఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు

కేసీఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏం తెలుసు?

కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు



02

హైదరాబాద్, నవంబరు 29 : తెలంగాణకు మొదట్నుంచీ కాంగ్రెస్ విలన్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. కేసీఆర్ పేరు లేకుండా ఒక్క ప్రసంగమైనా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. “కేసీఆర్ ఏడాదిన్నర గా బయటకు రావట్లేదని అంటున్నారు. గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్‌గానే ఉంటుంది. నాయకుడు ఎప్పటికైనా నాయకుడే. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే సంగతి తెలుస్తుంది. తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోంది. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని పెట్టారు” అని కేటీఆర్ మండిపడ్డారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

## అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం

ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు

అనుమానం ఉంటే 1930కు ఫిర్యాదు చేయాలి

ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్

డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్ చేసే మోసగాళ్లు, మనీ లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోద య్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు హెచ్చరించారు.





హైదరాబాద్, నవంబరు 29 : ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ -మిగతా 2 లో..



## 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ**

న్యూఢిల్లీ, నవంబరు 29 : పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు -మిగతా 2 లో..



## స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

ఆ బస్సులను తక్షణం పక్కన పెట్టేయండి

రాష్ట్రాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశం 10



## వేగంగా మామునూరు విమానాశ్రయం

**ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం**

చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు

అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు

వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి.

హన్మకొండ, నవంబరు 29 : కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ -మిగతా 2 లో..

## ఐబొమ్మ రవి నుంచి కీలక సమాచారం

ఐ అంటే ఇంటర్నెట్ అని వివరించిన రవి

మూడు రోజుల కస్టడీ అనంతరం చంచల్‌గూడకు తరలింపు 02





## గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ వ్యాపారం

**భూములు అమ్ముకునే కుట్ర**

**సిఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణలు**

సిద్దిపేట, నవంబరు 29 : గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు -మిగతా 2 లో..



## సిమ్ ఉంటేనే సేవలు

సిమ్ లేకుండా వచ్చే కాల్స్‌కు చెక్

కమ్యూనికేషన్ యాప్స్ కట్టడికి రంగం సిద్ధం

వాట్సప్, టెలిగ్రాంలకు కేంద్రం కీలక ఆదేశాలు.. 11

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత

ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి

మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన

మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు





## తెలంగాణకు మొదట్నుంచీ కాంగ్రెస్ విలన్

(మొదటిపేజీ తరువాయి)

కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాధను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులాంల ఎగురులాట కొంత కాలమే... వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## ఐబొమ్మ రవి నుంచి కీలక సమాచారం

**హైదరాబాద్, నవంబరు 29 :** ఐబొమ్మ పూర్తిపేరు 'ఇంటర్నెట్ బొమ్మ' అని ఈ కేసులో అరెస్టయిన ఇమంది రవి వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలని అనుకున్నట్లు తెలిపాడు. డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'ఎల్' అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వెల్లడించాడు. శనివారంతో నిందితుడి రెండో విడత కస్టడీ పూర్తయ్యింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని 3 రోజులపాటు ప్రశ్నించి.. కీలక సమాచారం సేకరించారు. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాల్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవేనని చెప్పాడు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపర్చారు. ఈ క్రమంలో అతను పోలీసుల ముందు సంచలన విషయాలు వెల్లడించాడు. రవి మెయిల్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు.. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్స్‌లో 21వేలకు పైగా సినిమాలను గుర్తించారు. పైరసీ వెబ్‌సైట్స్ నుంచి సినిమాలు రికార్డింగ్ చేసినట్టు గుర్తించారు. ఓటీటీలో వచ్చే సినిమాలను కూడా రికార్డింగ్ చేసినట్టు రవి అంగీకరించినట్లు తెలిసింది. రికార్డింగ్ చేసిన ఆడియోలు, వీడియోల క్వాలిటీ పెంచేందుకు.. కరేబియన్ దీవుల్లో ఔట్‌సోర్సింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి రవి పోలీసులకు వివరించాడు. తాను నిర్వహించిన వెబ్‌సైట్లపై కూడా క్లారిటీ ఇచ్చాడు. ఐబొమ్మ పూర్తిపేరు ఇంటర్నెట్ బొమ్మగా వెల్లడించాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని.. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని భావించినట్లు తెలిపాడు. అయితే డొమైన్‌లో సాంకేతిక సమస్యతో ఒ అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవే అని రవి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.



## సర్పంచ్ పదవికి పోటీలో మాజీ మావోయిస్ట్

### శివంగలపల్లి సర్పంచ్ స్థానానికి పోటీ

**రాజన్నసిరిసిల్ల, నవంబరు 29 :** తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి మాజీ మావోయిస్టు నేత జ్యోతి బరిలోకి దిగుతున్నారు. మావోయిస్టు పార్టీలో 19 సంవత్సరాలుగా పనిచేసి ప్రజా సమస్యల పోరాటానికి కృషి చేశానని, 2023 సంవత్సరంలో సంవత్సరంలో లొంగిపోయిన అనంతరం, గ్రామంలో ప్రజల సమస్యలపై దృష్టి సాధించినట్లు తెలిపారు. మూడేళ్ల క్రితం లొంగి పోయిన మాజీ మావోయిస్టు నేరెళ్ల జ్యోతి సర్పంచిగా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా శివంగలపల్లికి చెందిన నేరెళ్ల జ్యోతి 2005లో దళ సభ్యురాలిగా చేరారు. కోనరావుపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాలలో 2001లో పదో తరగతి చదివిన జ్యోతి.. 19 ఏళ్ల ప్రస్థానంలో జిల్లా కమిటీ సభ్యురాలి స్థాయికి చేరారు. రాష్ట్ర ప్రెస్ ఇన్ ఛార్జిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2023లో అనారోగ్య కారణాలతో కరీంనగర్ ఎస్పీ సుబ్బారాయుడు ముందు లొంగిపోయారు. ప్రస్తుతం గ్రామంలోనే ఉంటున్న జ్యోతి పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో శివంగలపల్లి సర్పంచ్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు. ప్రజాసేవ చేసే అవకాశం కోసం సర్పంచి పోటీలో నిల బడినట్లు జ్యోతి తెలిపారు.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020-2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.



## 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించిన విపక్ష నేత రాహుల్ ఇప్పటికే ప్రకటన చేశారు.



## గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ వ్యాపారం

(మొదటిపేజీ తరువాయి)

సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. 'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర్ఖంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. మిలియన్‌ల కొద్దీ డబ్బు మూటలు కట్టి ఢిల్లీకి పంపుడు కాంగ్రెస్ వంతు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యారు. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్. కృష్ణానది నీళ్ల పంపకంపై ఆంధ్రప్రదేశ్.. తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచేలా ట్రైబ్యునల్ ముందు మూడు రోజులుగా వాదిస్తుంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఈ విషయంపై మాట్లాడటం లేదు. తెలంగాణ రాష్ట్ర మూడు కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచాలని చూడొద్దు. తెలంగాణ రావడంతోనే మన రాష్ట్రం పచ్చని మాగాణిగా మారి పంటలు పండుతున్నాయి. రాష్ట్రం ఉన్నంత కాలం కేసీఆర్ పోరాట చరిత్ర ఉంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం దీక్ష దివస్ జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు నాయకులు. అంతకుముందు దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఉద్యమ స్ఫూర్తి పైలాన్‌ను తిరిగి ఆవిష్కరించారు.



## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**కర్నూలు, నవంబర్ 29 :** కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.



## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

(మొదటిపేజీ తరువాయి)

సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్‌ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలను,ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లు కట్టడమే కేంద్రం బాధ్యత అని.. విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణలో రాజకీయ కోలాహలం

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. డిసెంబర్ 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి వార్డు సభ్యులు, సర్పంచుల ఫలితాలను వెల్లడిస్తారు.

# ఆత్మత్యాగం చేసిన వారికన్నా మీరు గొప్పా?

- శ్రీకాంతాచారి ఆత్మత్యాగం గుర్తుకు రావడం లేదు
- గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్యలను ఎందుకు విస్మరించారు
- కేటీఆర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



**హైదరాబాద్, నవంబరు 29 :** తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్షను పెద్దదని చెప్పుకోవడం సరైందా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన దీక్ష నిజంగా ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసని, ఆ దీక్షను మహోన్నతంగా చూపించడానికి బీఆర్ఎస్ ప్రయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య వంటి అమరవీరుల త్యాగాలు ఎంత గొప్పవో గుర్తు చేశారు. అలాంటి త్యాగాలను పక్కన పెట్టి కేసీఆర్ దీక్షను ప్రోత్సహించడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ నాటకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు చూపుతున్న గౌరవం ప్రత్యేకమని, కేసీఆర్ మాత్రం ఉద్యమకారులను జైల్లో పెట్టిన చరిత్ర కలిగి ఉన్నాడని దయాకర్ అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని, ఆయన పాలన మానవతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేసీఆర్ దీక్షపై విమర్శలు చేస్తే కేటీఆర్ ఎందుకు అంత అసహనం చూపుతున్నాడని దయాకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో పనిచేసిన కాలంలో తెలంగాణ కోసం చిన్నారెడ్డి సంతకాల సేకరణలో మహేష్ గౌడ్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. సాగరహారం రోజున కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని కూడా ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై దయాకర్ ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. కాంగ్రెస్ విలీనానికి కేసీఆర్ అవకాశవాద రాజకీయాల వల్లే అడ్డుపడ్డాడని, మిలియన్ మార్చ్‌ను కూడా వ్యతిరేకించాడని తెలిపారు. గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్య వంటి ఉద్యమకారులు కేసీఆర్‌కు నచ్చరని అన్నారు. ఉద్యమ సమయంలో మరణించిన శ్రీకాంతాచారిని బీఆర్ఎస్ గుర్తు చేసుకోవడం లేదని ఎత్తి చూపారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పడిందని కేసీఆర్ అనేకసార్లు చెప్పినా, అదే సోనియా గాంధీని తర్వాత అవమానించడం అతని స్వభావానికి నిదర్శనమని దయాకర్ చెప్పారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను చంపడానికి కేసీఆర్ ప్రయత్నించాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యి సోనియా గాంధీకి తెలంగాణ బహుమతి ఇచ్చారని, బీఆర్ఎస్‌గా మారిన రోజే కేసీఆర్ పార్టీలో తెలంగాణ ఆత్మ చనిపోయిందని విమర్శించారు. అందె శ్రీ అంత్యక్రియల సందర్భంగా రేవంత్ రెడ్డి చూపిన మానవత్వం అందరిని ఆకట్టుకుందని అన్నారు. కేటీఆర్ రాజీవ్ గాంధీపై వ్యాఖ్యలు చేస్తే సహించబోమని దయాకర్ హెచ్చరించారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో 420 ముద్ర వేసుకున్న నాయకులు మాత్రమే మిగిలారని, సర్పంచ్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం పేరిట రాష్ట్రాన్ని దోచుకున్నవారు బీఆర్ఎస్ నాయకులేనని వ్యాఖ్యానించారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దారుణం

**వెంటనే క్షమాపణలు చెప్పాలి : ఎమ్మెల్యే అనిరుధ్**

**హైదరాబాద్, నవంబరు 29 :** కోనసీమపై తెలంగాణ నాయకుల దిష్టి పడిందని ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అనడం తప్పు మాత్రమే కాదు, దారుణమని మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎప్పుడూ మేము ఆంధ్రప్రదేశ్ సంక్షేమానికే మద్దతు ఇచ్చామని, రెండు రాష్ట్రాలు సౌహార్దంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటామన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర విభజన అడ్డుపడిందంటే మాత్రం ఊరుకోమన్నారు. పవన్ కళ్యాణ్ వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల గురించి, తెలంగాణ ప్రాంతం గురించి తప్పుగా మాట్లాడితే సహించబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు కోట్లు రూపాయల స్కామ్ చేసిన సందర్భాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో వారి భరతం పడతామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. పవన్ కళ్యాణ్‌కు తెలంగాణలో అభిమానులు ఉన్నారని, ఆయన సినిమాలను తెలంగాణ ప్రజలు ఎప్పుడూ బహిష్కరించ లేదని గుర్తుచేశారు. ప్రజల మధ్య విభేదాలు రేకెత్తించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు.

## ఢిల్లీ పేలుడు నిందితులకు పది రోజుల జ్యుడిషియల్ కస్టడీ

**న్యూఢిల్లీ, నవంబరు 29 :** ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథెర్, డాక్టర్ సహీన్ సయీద్, ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగాయ్‌లకు 10 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పాటియాలా హౌస్ కోర్టు శనివారంనాడు ఆదేశించింది. ఇంతకుముందు విధించిన 10 రోజుల కస్టడీ శనివారంతో ముగియడంతో ఈ నలుగురిని కోర్టు ముందు హాజరుపరిచారు. జమ్మూకశ్మీర్ పోలీసులు వెలుగులోకి తీసుకువచ్చిన 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్'కు సంబంధించి ఇంతవరకూ ఏడుగురికి పైగా అనుమానితులను అరెస్టు చేసారు. ఈ వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌కు నేరుగా ఢిల్లీ పేలుడుతో సంబంధం ఉందని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఆత్మహుతి పేలుడుకు సంబంధించిన ఆధారాలతో వివిధ రాష్ట్రాల్లో సోదాలు జరుపుతున్నామని, దాడిలో ప్రమేయమున్న వారిని గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో దర్యాప్తు సాగిస్తున్నామని ఎన్ఐఏ తెలిపింది. కాగా, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి అ÷-దదెకు తీసుకున్న రెండు నివాసాలను కూడా ఢిల్లీ పోలీసులు తాజాగా గుర్తించారు. తప్పుడు సమాచారం ఇచ్చి ఆ ఇళ్లను చాలాకాలంగా గనయి వాడుకుంటున్నాడు. తాను మాజీ సర్పంచ్‌ననీ, పండ్ల వ్యాపారం చేయాలనుకుంటున్నానని ఆ ఇంటి యజమానికి గనయి చెప్పినట్టు, ఏప్రిల్ నుంచి జూలై వరకూ నెలసరి అదెగా రూ.8,000 చొప్పున చెల్లించినట్టు గుర్తించారు. అ ప్రాంతానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే అల్-ఫలా యూనివర్శిటీ ఉంది. అరెస్టు ముందు వరకూ అందులోనే గనయి పనిచేశాడు.

## ఏకగ్రీవం జాబితాలో మరో గ్రామం

**చిన్నఅడిశర్లపల్లి పంచాయతీపై ఏకాభిప్రాయం**

**నల్లగొండ, నవంబరు 29 :** సర్పంచ్ ఏకగ్రీవంలో మరో గ్రామం చేరింది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామస్థులు ఏకగ్రీవానికి మొగ్గుచూపారు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచిగా వెంకటయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధి కోసం రూ.51.30 లక్షలు సొంత నిధులు సమకూరుస్తానని ఆయన గ్రామస్థుల ఎదుట అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆ మొత్తాన్ని గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి వినియోగించాలని గ్రామపెద్దలు తీర్మానించినట్లు సమాచారం. వాస్తవానికి ఇక్కడ మూడో విడతలో ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే, గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దీక్షా దివస్ పేరుతో డ్రామాలు

**బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డ సీతక్క**



**హైదరాబాద్, నవంబరు 29 :** బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ చేసేవాళ్లని.. అధికారం పోయిన తర్వాత ఇప్పుడు పది రోజుల పాటు దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. ప్రజలకు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో ఈ దీక్షా దివస్‌లో చెప్పాలని డిమాండ్ చేశారు. అది చెపివుంటే ప్రజలు గమనించే వారని అన్నారు. రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందన్నారు. ఈ విజయాలను ప్రజలకు వివరించేందుకు తాము 10 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. వీటిని అడ్డుకునే కుట్రతోనే దీక్షా దివస్ పేరుతో బిఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ది పొందింది కేసీఆర్ కుటుంబమేనని అన్నారు. అమరులు పోయారు ..వారి కుటుంబాలు పోయాయని అన్నారు. కానీ బిఆర్ఎస్ నేతలు మాత్రం కోట్లకు పడగలెత్తారని మండిపడ్డారు. ఆ పార్టీ దగ్గర అధికారం మాత్రమే లేదు. కోట్లాది రూపాయలు ఉన్నాయి. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటాం.. లేకపోతే బయటకే రావొద్దని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీక్షా దివస్ పేరుతో చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని మంత్రి అన్నారు. కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో ఆమెపై అప్పటి ప్రభుత్వం కేసు నమోదు చేసింది. కేసు విచారణలో భాగంగా నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరయ్యారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**

**సిద్దిపేట, నవంబరు 29 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనలో భాగంగా డిసెంబర్ 3వ తేదీన హుస్నాబాద్‌లో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో హుస్నాబాద్ పట్టణ శివారులోని ఏనె వద్ద మైదానంలోని బహిరంగ సభ ప్రాంగణాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. పోలీసులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ప్రజాపాలన ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన అభివృద్ధి, ఇంకా చేయాల్సిన అభివృద్ధి పనులపై ఈ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన అనేక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రుల సహకారంతో మిగిలిన సమస్యలను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిష్కరించి ముందుకెళ్లే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. నాలుగు జిల్లాల మధ్యలో కేంద్రంగా ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సభకు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

## దీక్షా దివస్ అంటే స్వాతంత్ర్య దినోత్సవమే

- తెలంగాణ వచ్చేదాకా దీక్ష విరమించని కెసిఆర్
- భువనగిరి దీక్షా దివస్‌లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి, నవంబరు 29 :** కేసీఆర్ నా శవయాత్ర.. తెలంగాణ జైత్ర యాత్ర ఒకేసారి జరగాలి అన్నారని.. అప్పటిదాకా దీక్ష విరమించేది లేదని పట్టుబట్టారని అంటూ ఆనాటి ఘటనలను మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి గుర్తు చేశారు. ఆనాటి ఆంధ్రా పోలీస్‌లు, నాయకులు ఎన్నో జిమ్మిక్కులు చేశారని.. అయినా అన్నింటిని ఛేదించి తెలంగాణ సాధించామన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ వేడుకల్లో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రరెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 29 దీక్ష దివస్ మనందరికీ స్వాతంత్ర్యం తెచ్చిన రోజు అని తెలిపారు. దేశానికి ఆగస్టు 15 ఎలాగో, మనకు నవంబర్ 29 అలాగేనన్నారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి, మొక్కవోని పట్టుదలతో దీక్ష చేసి, ఢిల్లీ మెడలు వంచిన రోజనరి పేర్కొన్నారు. కేసీఆర్ దీక్ష చేసిన 11 రోజులు ఒక్కోక్షణం ఒక్కో భయంతో గడిపామని.. తమ నేతకు ఏమైనా అయితే తెలంగాణ ఎటు పోతుందో అని కన్నీరు పెట్టామన్నారు. కే హైదరాబాద్ లేకుండా తెలంగాణ అన్నారని.. అప్పుడు కేసీఆర్ గుండె లేని మనిషి వున్నా లేనట్లే హైదరాబాద్‌తో కూడిన తెలంగాణనే కావాలని పట్టుబట్టారన్నారు. ఢిల్లీ గడగడలాడిపోయిందని.. తెలంగాణ బెబ్బులిలా నిలబడి బరిగీసి కొట్లాడింది.. లక్ష్యం ముద్దడినం అంటూ గుర్తు చేశారు. కేసీఆర్ అంటే తెలంగాణ తెచ్చిన ముఖ్యమంత్రి.. తెలంగాణ కోసం చావు అంచుల దాకా, పేగులు తెగే దాకా కొట్లాడిన ఉక్కు మనిషి కేసీఆర్ అన్నారు. అలాంటి కేసీఆర్‌పై ఇప్పుడు కాంగ్రెస్ దొంగలు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని.. తస్మాత్ కొడుకుల్లారా.. కేసీఆర్‌పై నోరు జారితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి దేవుడని.. అందరి గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత మా కేసీఆర్ అన్నారు. కేసీఆర్ సైనికులుగా మేమంతా తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పని చేశామని.. ఇప్పుడు వస్తున్న 24 గంటల కరంట్, మంచి నీళ్లు, పాడి పంటలు, తెలంగాణ ఆదాయం అన్ని అన్ని కేసీఆర్ సాధించినవేనన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు అనుభవిస్తున్న పదవులు అన్ని కేసీఆర్ తెచ్చినవేనని.. కేసీఆర్‌పై కుట్రలు చేయని పార్టీ లేదని.. ఎప్పుడు పిల్లి శాపనార్థాలు పెడతారని విమర్శించారు. ఇప్పుడు కూడా కేసీఆర్ ఆరోగ్యం బాగాలేదని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని.. కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. తెలంగాణ అభివృద్ధి జరిగేది ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమని.. తెలంగాణ వాదులపై తుపాకీ ఎక్కుపెట్టిన దుర్మాగుడు రేవంత్.. ఆయన పాలనే ఇప్పుడు నడుస్తుండడం దౌర్భాగ్యమన్నారు. తెలంగాణలో లాఠీ, లూఠీ పాలన నడుస్తుందని.. తెలంగాణ కాంగ్రెస్ విముక్త రాష్ట్రంగా అయ్యేంత వరకు పోరాటం చేద్దామంటూ జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## సర్పంచ్ ఎన్నిక కోసం ఎస్ఐ రాజీనామా

**కోదాడ, నవంబరు 29 :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతుంది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు. కోదాడ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్లు తన ఉద్యోగానికి రాజీనామా సమర్పించారు. స్వస్థలం కోదాడ మండలం గుడిబండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆయన స్వచ్ఛంద పదవి విరమణ చేశారు. పుట్టిన ఊరికి సేవ చేయడమే లక్ష్యంగా ఇంకా 5 నెలల సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ తీసుకున్నట్లు వెల్లడించారు. మేజర్ గ్రామ పంచాయతీ అయిన గుడిబండలో మొత్తం జనాభా 4,486. ఓటర్లు 3,813. వార్డులు 12. ఆదివారం నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగనుంది.



## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో డాక్టర్

**అధికా లాభాల పేరుతో రూ.14 కోట్లు స్వాహా**

**హైదరాబాద్, నవంబరు 29 :** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఓ డాక్టర్ సర్వం పోగట్టుకున్నాడు. మోసాలను అడ్డుకునేందుకు పోలీసులు ఎన్నో రకాలు చర్యలు తీసుకున్నప్పటికీ సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో దూసుకుపోతున్నారు. ప్రజలను మోసం చేస్తూ భారీగా డబ్బులను కొట్టేస్తున్నారు. తమ మాయ మాటలతో ప్రజల బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను ఈజీగా సొంతం చేసుకుంటున్నారు. యాప్‌లను, కొత్త లింక్‌లను ఓపెన్ చేయొద్దని, ఓటీపీలు చెప్పవద్దని పోలీసులు పదే పదే చెబుతున్నారు. అయినా కూడా సైబర్ నేరగాళ్లు రోజుకో రకం మోసాలకు తెరతీస్తున్నారు. తాజాగా తెలంగాణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఓ డాక్టర్.. సైబర్ నేరగాళ్ల వలలో పడి పెద్ద మొత్తంలో నగదును పోగుట్టుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ డాక్టర్‌ను సైబర్ కేటుగాళ్లు ఎంతో ఈజీగా ట్రాప్ చేశారు. పెట్టుబడుల పేరుతో దాదాపు రూ.14 కోట్లను స్వాహా చేశారు. సదరు నేరగాళ్లు డాక్టర్‌ను సోషల్ మీడియా ద్వారా సంప్రదించారు. మోనిక మాధవన్ పేరుతో ఫేస్‌బుక్‌లో డాక్టర్‌కు మెసేజ్ చేశారు. ఆపై నకిలీ ట్రేడింగ్ వెబ్‌సైట్ లింక్ పంపించారు నేరగాళ్లు. చాలా పెద్ద మొత్తంలో లాభాలు వచ్చాయని డాక్టర్‌ను నమ్మించారు. అయితే డబ్బు విత్ డ్రా చేయాలంటే ట్యాక్స్ కట్టాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. మొదట డాక్టర్ దానిని పట్టించుకోకపోవడంతో ట్యాక్స్ పే చేయాల్సిందే అంటూ అతడిపై సైబర్ నేరగాళ్లు తీవ్ర ఒత్తడి తీసుకొచ్చారు. ఇక డబ్బులు భారీగా వస్తాయన్న భ్రమలో డాక్టర్ కూడా వచ్చే డబ్బు కోసం ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లకు సమర్పించుకున్నాడు. తాను ట్యాక్స్ పే చేసినప్పటికీ అవతలి నుంచి ఎలాంటి నగదు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించాడు. వెంటనే సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన సైబర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాక్టర్‌కు వచ్చిన మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరు పంపారు? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీ మొత్తంలో నగదును పోగుట్టుకోవద్దని ప్రజలకు సైబర్ పోలీసులు మరోసారి హెచ్చరించారు.

## స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో మోసం

**ముఠాను అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు**

**హైదరాబాద్, నవంబరు 29 :** స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో భారీ మోసాలకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ముంబయిలో ఇద్దరిని అరెస్టు చేయగా.. వారిలో ప్రధాన నిందితుడు రవికుమార్‌తో పాటు మ్యూల్ బ్యాంక్ అకౌంట్లు సమకూరుస్తున్న శివేంద్ర అశోక్ సింగ్ ఉన్నారు. హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి ట్రేడింగ్ పేరుతో రూ.12.30 లక్షలు మోసం చేసినట్లు సమాచారం. నిందితులపై దేశవ్యాప్తంగా 12 కేసులు ఉన్నట్లు గుర్తించారు. నిందితుల విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వీరిని వలపన్ని పట్టుకున్నారు.

## దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వారు స్మరణీయులు

**వీరనారి అవార్డుల ప్రదానోత్సవంలో సిపి సజ్జనార్**



**హైదరాబాద్, నవంబరు 29 :** దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలను మర్చిపోకూడదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. సైనిక్‌పురి ఎంకే రావు మెమోరియల్ హాల్లో శనివారం బొండాడ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన వీరనారి అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇండో పాక్ యుద్ధంలో అనేకమంది అమరులయ్యారని, వారి త్యాగాలను స్మరించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా 51 మంది మాజీ సైనిక ఉద్యోగులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో బొండాడ గ్రూప్ ఛైర్మన్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పోలీసు శాఖ మరో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీఐటీ సెంట్రల్ ఇన్వెస్ట్ గేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్నారు. సెన్సేషనల్ కేసులతో పాటు కీలక కేసులను సీఐటీకి బదిలీ చేసేలా చర్యలు తీసుకోనున్నారు. సాధారణ కేసులతో సంబంధం లేకుండా సీఐటీ టీమ్ ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం అవుతుందని భావిస్తున్నారు పోలీస్ ఉన్నతాధికారులు. కేసు దర్యాప్తు దగ్గర నుంచి కోర్టులో ఛార్జ్ షీట్స్, ట్రయల్ వరకు సీఐటీ టీమ్ మానిటర్ చేసే విధంగా అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

## కేబీఆర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్

**నేడు ప్రారంభించనున్న జీహెచ్ఎంసీ**

**హైదరాబాద్, నవంబరు 29 :** భాగ్యనగరంలో తొలిసారిగా ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్ అందుబాటులోకి రానుంది. ఆదివారం నుంచి జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద జీహెచ్ఎంసీ ప్రారంభించనుంది. ఇప్పటికే మల్టీ లెవెల్ పార్కింగ్‌కు ట్రయల్ రన్ పూర్తి చేసింది. నగరంలో ఇదే మొదటి ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ పార్కింగ్. ఉదయం, సాయంత్రం సమయంలో వాకింగ్‌కు వచ్చేవారితో పాటు చుట్టుపక్కల్లోని స్థానికులు వాహనాలను పార్కింగ్ చేసుకునే సదుపాయం కల్పించింది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మల్టీలెవెల్ పార్కింగ్ వ్యవస్థను నిర్మించింది నవ నిర్మాణ్ అసోసియేట్స్. ఒకేసారి 72 కార్లు పార్కింగ్ చేసే సదుపాయం ఉంది. డిజైన్, బిల్డ్, ÷నాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ మోడల్‌లో మల్టీ లెవెల్ పార్కింగ్‌ను నిర్వహించనుంది నవ నిర్మాణ అసోసియేట్. ముందగానే పార్కింగ్ బుక్ చేసుకునేందుకుగానూ నావిగేషన్, ఇతర సర్వీసుల కోసం ఒక మొబైల్ యాప్‌ను తీసుకురానుంది.

# రాజకీయ పార్టీల నిబద్ధతకు పరీక్ష!



**రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్దామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ది పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితు ల్లో ప్రభుత్వం పాతపద్దతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్దం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం.**

రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పుడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయాంగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్‌జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు. కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది. కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరికి ఇందిరా సహానీ కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడింది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు.

నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి. సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానిం చేందుకు, గ్రామాలను అభివృద్దిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది. దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు. మరొకవైపు శాసనసభలో చేసిన తీర్మానాలకు కట్టుబడి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌ను ఆశ్రయించాలనే ఉద్యమం కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రచారం వేగంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా చేరింది. గ్రామాల్లో కూడా ఇప్పుడిప్పుడే యువత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది. ఎంతకాలం వృద్ద జంబుకాలే పార్టీల్లో వేలాడకుండా కొత్తతరాన్ని ఆహ్వానించాలి. సమాజంలో అట్టడుగుస్థాయి వర్గాలను వెతికి పట్టుకుని, వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకుని రావాలి. ఎంతకాలం వారిని కేవలం కార్యకర్తలుగానే ఉపయోగించకునే దౌర్భాగ్యం నుంచి బయటపడి నవతరం నాయకత్వం అవతరించే దిశగా నేడు పార్టీలు అడుగులు వేయాలి. పార్టీపరంగా వారికి అండదండలు కల్పించాలి. సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతర అవగాహన కల్పించాలి. వారిని రాజకీయాల్లో రాటుదేలేలా చేయాలి. విద్యార్థి ఉద్యమాలతో రాటుదేలిన వారిని ముందుకు దింపాలి. ఇందుకు పార్టీపరంగా సమైక్య పోరాటం అనివార్యంగా గుర్తించాలి. తెలంగాణ శాసనసభలో చేసిన ఏకగ్రీవ తీర్మాణాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపాయి. అదే స్ఫూర్తితో బీసీ సభ్యులను ఇప్పుడు గెలిపించుకోవాలి.

పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికకు పార్టీ గుర్తు ఉండదన్న నెపంతో వీరిని పక్కన పెట్టాలని చూస్తే అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఉండదు. అందువల్ల అన్ని పార్టీలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచన చేసి, రిజర్వేషన్లు లేనిచోట్ల వివిధ వర్గాల అభ్యర్థులను నిలబెట్టి ముందుకు నడిపించాలి. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా మనకు సమానత్వం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో మనకు అసమానతలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రాజకీయాల్లో పదవుల పందేరంలో ఇప్పటికీ అంగ్రవర్గాలదే పైచేయిగా ఉంటోంది. మనం ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి. లేకుంటే అసమానతలు ఎదుర్కొంటున్న వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంటే, అజమాయిషీ చెలాయిస్తున్న వారు అడుసులో కూరుకు పోతారు. ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని బలోపేతం చేయాలంటే అసమానతలు అన్నవి తొలగించుకుంటూ పోవాలి. అందుకు రిజర్వేషన్లే ప్రాతిపదిక కానవసరం లేదు. రాజకీయ సంకల్పం ఉంటే ఇది సాధ్యం అవుతుంది. ఉన్నత వర్గాల వారికి చట్టసభల్లో స్థానాలు తగ్గించి, బీసీ వర్గాలకు స్థానాలు పెంచడం వల్ల సామాజిక సామరస్యత వస్తుంది. ఇప్పుడు రిజిర్వేషన్ల కోసం కొట్లాడుతున్న బీసీ నాయకులను ఎన్నికలలో గెలిపించిన చరిత్రను లిఖించినవారు అవుతారు.

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్‌ఎస్ దీక్షా దివస్

- సిద్దిపేటలో హరీష్ రావు బైక్ ర్యాలీ
- తెలంగాణ భవన్‌లో అమరవీరులకు కేటీఆర్ నివాళి





**హైదరాబాద్, నవంబర్ 29 :** రాష్ట్రవ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. సిద్దిపేటలో అంబేడ్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు.



తెలంగాణ భవన్‌కు భారీగా బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణా రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డిలో అమరవీరులకు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్ ఇతర బీఆర్‌ఎస్ నాయకులు నివాళులర్పించారు.

## దిత్వా తుపాను.. తమిళనాడు హై అలర్ట్

**చెన్నై, నవంబరు 29 :** దిత్వా తుపాను కారణంగా తమిళనాడులోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు తుపాను కదులుతున్న నేపథ్యంలో ఆయా విభాగాలు అప్రమత్తమయ్యాయి. భారీ వర్షాల కారణంగా తమిళనాడులో అనేక విమాన సర్వీసులు రద్దు కావడంతోపాటు స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే ఇండిగో ప్రయాణికులకు సూచన చేయగా, తాజాగా ఎయిరిండియా కూడా విమాన సర్వీసుల ప్రభావంపై అడ్వైజరీ జారీ చేసింది.

### 54 విమానాలు రద్దు..

భారీ వర్షాల కారణంగా వివిధ జిల్లాలకు నడిచే 54 విమాన సర్వీసులను రద్దు చేసినట్లు చెన్నై ఎయిర్‌పోర్ట్ వెల్లడించింది. భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా చెన్నై సహా దక్షిణాది నగరాల నుంచి రాకపోకలు సాగించే విమాన సర్వీసులపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఎయిర్ ఇండియా అడ్వైజరీలో పేర్కొంది. ఎయిర్‌పోర్టుకు బయలుదేరే ముందు విమాన సర్వీసు స్టేటస్‌ను చెక్ చేసుకోవాలని సూచించింది. అంతకుముందు ఇండిగో కూడా ఇదే విధమైన అలర్ట్ విడుదల చేసింది. వర్షాల నేపథ్యంలో దక్షిణ రైల్వే కూడా అప్రమత్తమైంది. భారీ వర్షం,



ఈదురు గాలులతో రామేశ్వరంలోనూ రెండో రోజు జనజీవనం స్తంభించింది. రామనాథపురం, నాగపట్నంలలో వర్షం ప్రభావం తీవ్రంగా ఉంది. తుపాను తీరం దాటే సమయంలో చెన్నైలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అనేక ప్రాంతాల్లో ఎస్టీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ సహా 28 విపత్తు ప్రతిస్పందన దళాలను రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దించింది. ప్రభావిత జిల్లాల్లో 6వేల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వైమానిక, కోస్ట్‌గార్డ్ కూడా అప్రమత్తంగా ఉన్నాయి. తుపాను కారణంగా శ్రీలంక అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.

## ప్రభుత్వ స్థలంలో విల్లాలు కట్టి అమ్మకం

**రెయిన్‌బో మెడోస్ నిర్మాణ సంస్థ మోసం**

**హైదరాబాద్, నవంబరు 29 :** సంగారెడ్డి జిల్లాలోని కిష్టారెడ్డిపేటలో రెయి-న్‌బో మెడోస్ నిర్మాణ సంస్థ పాల్పడిన అతిపెద్ద రియల్ ఎస్టేట్ మోసం తాజాగా వెలుగు చూసింది. ప్రభుత్వ స్థలంలో విల్లాలను కట్టి 40కోట్లకు మోసం చేసింది. రెవెన్యూ అధికారులు ఈ తతంగాన్ని చోద్యం చూశారే తప్ప నిలదీయలేదు. హెచ్‌ఎండీఏ ఆమోదించిన లేఅవుట్‌గా నమ్మించి, పలు సర్వే నంబర్లలో ఏకంగా 40 విల్లాలను అక్రమంగా నిర్మించి అమాయక ప్రజలకు విక్రయించారు. ఇటీవల రెవెన్యూ అధికారుల సర్వేలో ఈ విల్లాలన్నీ సర్వే నంబర్లు 198, 199, 204, 208, 210లలోని ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, కొనుగోలు దారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విల్లాల కోసం ఒక్కో కుటుంబం రూ. 90 లక్షల నుంచి రూ. 1.1 కోటి వరకు వెచ్చించింది. మొత్తంగా, బాధితులు సుమారు రూ. 40 కోట్లకు పైగా పెట్టుబడిని నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ మోసం వెలుగులోకి రాగానే, తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఆందోళనకు దిగారు. గతంలోనే కొందరు బాధితులు అనుమానం వ్యక్తం చేసినప్పుడు, ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే తాము తీసుకున్న డబ్బు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని రెయిన్‌బో మెడోస్ సంస్థ లిఖితపూర్వక ఒప్పందం (ఓక్షజ) ఇచ్చింది. అయితే, ఇప్పుడు అది ప్రభుత్వ స్థలం అని నిర్ధారణ కావడంతో, నిర్మాణ సంస్థ స్పందించకుండా ముఖం చాటేయడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తమ ఇళ్లు ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు తేలడంతో, హెచ్‌ఎండీఏ, ఎంఆర్‌ఓ, ఆర్‌డిఓ వంటి ప్రభుత్వ వ్యవస్థలు ప్రభుత్వ భూమిని తనిఖీ చేయకుండా ఈ నిర్మాణాలకు ఎలా అనుమతి ఇచ్చాయని బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంస్థ తమను మోసం చేసిందని ఆరోపిస్తూ, సంస్థ భాగస్వాములైన ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి ప్రసాద్, ఎన్.వి. నరసింహారావులపై క్రిమినల్ కేసు నమోదు చేసి, తమకు అయిన నష్టాన్ని పూర్తిగా తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం, బాధితులు అమీన్‌పూర్ పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో, బాధితులకు న్యాయం జరుగుతుందో లేదో తెలియాల్సి ఉంది.

## దూసుకొస్తున్న దిత్వా తుఫాన్

**అమరావతి, నవంబరు 29 :** నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపా రు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీకి బ్రేక్

**హైదరాబాద్:** తెలంగాణలో ఇందిరమ్మ చీరల పంపిణికి బ్రేక్ పడింది. ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీని అధికారులు నిలిపేశారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఇప్పటి వరకు 44 లక్షల చీరలను పంపిణి చేసిన ప్రభుత్వం.. మొత్తం కోటి చీరలను పంపిణీ చేయాలని టార్గెట్‌గా పెట్టుకుంది. కాగా, తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఇవాళ(నవంబర్ 29 శనివారం)తో ముగిసింది. ఆదివారం నామినేషన్ల పరిశీలనకు అధికార యంత్రాంగం ద్వారా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. నామినేషన్ల స్క్రూటినీ పూర్తయ్యాక చెల్లుబాటయ్యే అభ్యర్థుల జాబితా రూపొందిస్తారు. తిరస్కరణ నామినేషన్లపై అప్పీలు చేసుకునే అవకాశం కల్పించారు. సర్పంచ్/వార్డు మెంబర్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైన పక్షంలో సదరు అభ్యర్థి సంబంధిత రెవెన్యూ డివిజనల్/ సబ్ కలెక్టర్ వద్ద రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై అప్పీలు చేసుకోవచ్చు. నామినేషన్ల పరిశీలన తేదీ మరుసటి రోజు నామినేషన్ల తిరస్కరణపై అప్పీలు దాఖలు చేసుకోవచ్చు. అప్పీలు దాఖలు చేసిన మరుసటి రోజే ఆ అప్పీలును సంబంధిత అధికారి పరిష్కరిస్తారు. అసంపూర్తి సమాచారం, అవసరమైన పత్రాలు జతచేయకపోవడం, ఆయా అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు జోడించని కారణంగా గతంలో పలువురు సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ గురైన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో నామినేషన్ల పరిశీలనకు ప్రాధాన్యం ఏర్పడింది. నామినేషన్ల తిరస్కరణ అవకాశాలు తగ్గించుకునేందుకు వీలుగా నామినేషన్ల పరిశీలనకు అభ్యర్థులు వివిధ డాక్యుమెంట్లు తమ వద్దే ఉంచుకుంటే శ్రేయస్కరమని అధికారులు చెబుతున్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల లోపు అభ్యర్థులు పోటీ నుంచి ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఆ తర్వాత పోటీలో ఉన్న సర్పంచ్ /వార్డుల అభ్యర్థుల జాబితాను ప్రచురిస్తారు.

## కత్తులతో దాడి..

**నెల్లూరు:** ఓ హత్య కేసులో నిందితులను పట్టుకునే క్రమంలో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటన నెల్లూరు జిల్లా కోవూరులోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద జరిగింది. శుక్రవారం రాత్రి కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో పెంచలయ్య అనే వ్యక్తిని కొందరు దుండగులు హత్య చేశారు. నిందితులు షుగర్ ఫ్యాక్టరీ వద్ద దాక్కున్నట్లు తెలుసుకున్న పోలీసులు వారిని పట్టుకునేందుకు అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులపై నిందితులు కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో కానిస్టేబుల్ ఆదినారాయణకు గాయాలయ్యాయి. దీంతో వారిపై పోలీసులు కాల్పులు జరపగా.. నిందితుడు జేమ్స్ మోకాలికి గాయమైంది. కానిస్టేబుల్, నిందితుడిని నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పరారీలో ఉన్న 9 మంది నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## రేవంత్ సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం

**పోటీచేసే వారి నుంచి ఒకరిని ఎన్నుకోవాలని నిర్ణయం**

**కొడంగల్, నవంబరు 29 :** సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లె సర్పంచ్ ఏకగ్రీవమైంది.. ఎస్సీకి రిజర్వ్ అయిన కొండారెడ్డిపల్లె సర్పంచ్ పదవికి 15 మంది పోటీ పడ్డారు. చివరికి సర్పంచ్ ఎన్నికను గ్రామ పెద్దలు ఏకగ్రీవం చేశారు.. 15 మందిలో ఒకరి పేరును సీల్డ్ కవర్‌లో ప్రకటించనున్నారు. ఎవరి పేరు వచ్చినా గ్రామం మొత్తం సమిష్టిగా ఆ నిర్ణయాన్ని గౌరవించాలనేది గ్రామ నాయకత్వం అభిప్రాయంగా చెబుతున్నారు. మరోవైపు.. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు నేటితో పూర్తయ్యింది. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తుండగా శుక్రవారం సర్పంచి పదవులకు 4,901 నామినేషన్లు వచ్చాయి. దీంతో మొత్తం నామపత్రాల సంఖ్య 8,198కి చేరింది. అటు మొన్న, నిన్న కలిపి వార్డు సభ్యులకు 11, 502 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు వెల్లడించారు. తొలి విడతలో 4,236 సర్పంచ్, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబర్ 3. డిసెంబర్ 11న మొదటి దశ ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుంది, అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుంది.



## కాకినాడలో చోరీలు..

**రూ.59 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

**కాకినాడ:** జిల్లావ్యాప్తంగా జరిగిన ఆరు చోరీ కేసుల్లో రూ. 59.6 లక్షల విలువైన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 12 మంది నిందితులను అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపిన వివరాల ప్రకారం.. అన్నవరంలో ఓ ఇంట్లో చోరీ కేసులో 172 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. విశాఖ జిల్లా భీమిలి మండలం చేపల ఉప్పాడకి చెందిన సీహెచ్ ఎల్లాజీని అరెస్టు చేశారు. నిందితుడిపై 20 బైక్ దొంగతనాలు, ఇతర కేసులు ఉన్నాయి. ప్రత్తిపాడు గోల్డ్ షాప్ చోరీ కేసులో 11 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని, 9 మంది నిందితులను అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. జగ్గంపేట, తుని, విజయవాడ పరిధిలో జరిగిన 4 వేర్వేరు బ్యాగ్ చోరీల కేసుల్లో 176 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో అంతర్ జిల్లా మహిళా దొంగల గ్యాంగ్ అయిన తాడేపల్లిగూడెం, యాగరిపల్లి కాల్వగట్టుకి చెందిన గేరక వరలక్ష్మి, మరసాని సత్యవేణిలను అరెస్ట్ చేశారు. వీరిద్దరూ పాత నిందితులు అని పోలీసులు తెలిపారు.

## నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**నాగర్ కర్నూల్ జిల్లా:** నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం సృష్టించింది. హాస్టల్‌లో జూనియర్ విద్యార్థులను గోడ కుర్చీ వేయాలంటూ సీనియర్లు ర్యాగింగ్ చేశారు. 15 రోజుల క్రితం ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. యాంటి ర్యాగింగ్ కమిటీకి జూనియర్లు ఫిర్యాదు చేశారు. నలుగురు విద్యార్థులు దీపక్ శర్మ, హేమంత్ చౌదరి, కిషన్ బెనీవల్, అలోక్ గనిలను రెండు నెలల పాటు కాలేజీ, హాస్టల్ నుంచి ఏడాదిపాటు ప్రిన్సిపల్ సస్పెండ్ చేశారు.గత ఏడాది సీనియర్లు ర్యాగింగ్ చేశారంటూ దీపక్ శర్మ అప్పట్లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పుడు జూనియర్లను ర్యాగింగ్ చేసిన అప్పటి బాధితుడు దీపక్ శర్మ కావడం ఈ ఘటనలో బిగ్ ట్విస్ట్.



## కేసీఆర్ ఆమరణ దీక్షకు 16 ఏండ్లు..

- తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు..
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, నేడు న్యూస్ :** దీక్షా దివాస్ సందర్భంగా హన్మకొండలోని కాలేజీ సెంటర్లో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కాసేపు మౌనం వహించి అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాళోజీ నారాయణ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...దీక్షా దివాస్.. తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక రోజు..కెసిఆర్ సచ్చుడో..తెలంగాణ వచ్చుడో..అనే పోరు రణ నినాదంతో తెలంగాణ స్వరాష్ట్రం కోసం 16 ఏళ్ల క్రితం ఉద్యమ నేత, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష దిగిన రోజు నేటి ఈ దీక్షా దివాస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప ఆలయంలో మహా అన్న ప్రసాదం

**పరకాల, నేడు న్యూస్ :** పరకాల పట్టణంలోని హరిహరసుత అయ్యప్ప ఆలయంలో శనివారం రఘు రాజిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు. అన్న ప్రసాద కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించి దంపతులను ఆశీర్వదిం చారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాపూరావు గురుస్వామి, దేశపతి గురుస్వామి, కానుగుల గోపీనాథ్, సంఘ పురుషోత్తం, చాట్ల రజినీకాంత్, బండారి యాదగిరి, తదితరు స్వాములు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**పరకాల, నేడు న్యూస్ :** సంగెం మండలం పల్లారి గూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలతో మమేకమై,అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్,బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ నచ్చుతున్నాయి అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అలాగే, కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో పోడేటి రాజు, జన్ను సురేష్, జక్కుల హరీష్, మధు, శంకర్, ప్రవీణ్ ప్రశాంత్, తరుణ్ ,సతీష్ ,రాజు, మురళి, శ్రీకాంత్ చేరారు.



## ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ

**పాలకుర్తి, నేడు న్యూస్:** తెలంగాణలో జరగబోయే రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల నిర్వహణ కొరకు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ పరిపాలన అధికారి వేదవతి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు క్రమశిక్షణతో విధిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నికలను సజావుగా జరపాలని కోరారు సాధారణ ఎన్నికలలో పాలకుర్తి మండలంలో 52845 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారూ వారి కొరకు మూడవ విడత ఎన్నికలు నిర్వహించబడునని తెలిపారు 38 పోలింగ్ కేంద్రాలలో 336 పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేయడమైనది ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనాథ్ రెడ్డి, సూపర్డెంట్ రవీందర్, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దీక్ష దివస్ సందర్భంగా కెసిఆర్‌కి పాలాభిషేకం

**పాలకుర్తి,నేడు న్యూస్:** పాలకుర్తి మండలంలో ఘనంగా దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఅనంతరం ఆనాటి ఉద్యమకారులకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక రోజు, గల్లీ గల్లీని కదిలించి, ఢిల్లీని ఉరికించిన దీక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గోన్నారు.

# ప్రేమ వైఫల్యం..

## యువ జీవితాలపై మరణ శాసనం.!





**యువ హృదయాలకు ప్రేమ ఒక అత్యంత సున్నితమైన భావోద్వేగ పరంపర. జీవితంలో ఆశలు, కలలు, భవిష్యత్తు ప్రణాళికలు అన్నీ ప్రేమ అనే పునాదిపైనే ఆధారపడి ఉంటాయి. కానీ, ఆ పునాది అకస్మాత్తుగా కుప్పకూలినప్పుడు, ముఖ్యంగా మోసం లేదా విశ్వాసఘాతుకం రూపంలో విఫలమైనప్పుడు, ఆ ప్రభావం యువ మనస్సుపై తీవ్రమైన మానసిక ప్రకంపనలు సృష్టిస్తుంది. ఆ ఘోర వైఫల్యం, భవిష్యత్తుపై అలుముకున్న అంధకారం, మరియు అవమానం అనే భావాలు కొన్నిసార్లు యువకులను నిస్సత్తువలోకి నెట్టివేస్తాయి.**

**విఫల ప్రేమ ఫలితంగా కలిగే తీవ్ర మనస్తాపం మరియు వేదన వారిలో ఆత్మహత్యా ధోరణిని పెంచి, అల్లారుముద్దుగా పెంచుకున్న జీవితాలను క్షణంలో నిశ్శబ్దం చేస్తుంది. అటువంటి దురదృష్టకర మరియు హృదయవిదారక ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.**

**హైదరాబాద్, నేడు ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లాలోని ఏర్గట్ల మండలం దోంచంద గ్రామంలో నాగిరెడ్డి రాజారెడ్డి, రాజవ్వ దంపతులకు చిన్న కుమారుడు శ్రీకాంత్ (29). తల్లిదండ్రులు ఎంతో ప్రేమతో పెంచుకున్న శ్రీకాంత్, ఉన్నత చదువులు పూర్తి చేసి, లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఆ కుటుంబానికి గర్వకారణంగా ఉన్నాడు. వారి జీవితం సంతోషంగా సాగుతున్న సమయంలో, అనుకోని విషాదం వారిని చీకటిలోకి నెట్టింది. శ్రీకాంత్ సుమారు ఆరేళ్ల పాటు ఒక యువతిని ప్రేమించాడు. ఆమె కూడా అతడిని ప్రేమించింది. ఈ నేపథ్యంలోనే లండన్‌లో మంచి ఉన్నత స్థాయి ఉద్యోగం చేస్తున్న శ్రీకాంత్, తను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకుని సుఖమయ జీవితాన్ని గడపాలని కలలు కన్నాడు. అయితే, యువతికి ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తున్నారని, తక్షణమే స్వదేశానికి రావాలని ఆమె శ్రీకాంత్‌కు ఫోన్ చేసింది. ఆమె మాట ప్రకారం శ్రీకాంత్ 5 నెలల క్రితం లండన్ నుంచి దోంచంద గ్రామానికి చేరుకున్నాడు. అనంతరం తన ప్రేమ వ్యవహారాన్ని యువతి తల్లిదండ్రులకు చెప్పి పెళ్లికి అంగీకరించమని కోరాడు. శ్రీకాంత్‌తో పెళ్లికి యువతి తల్లిదండ్రులు ససేమిరా అంగీకరించలేదు. అంతేకాక, మరొక వ్యక్తితో ఆమె వివాహానికి ముహూర్తం నిర్ణయించారు. అత్యంత బాధాకరం ఏమిటంటే, శ్రీకాంత్‌ను ఆరేళ్లు ప్రేమించిన ఆ యువతి సైతం, తన తల్లిదండ్రులు చూపించిన వ్యక్తినే ఈ నెల 7వ తేదీన పెళ్లి చేసుకునేందుకు అంగీకరించింది.

ఆరేళ్లుగా తనను నిజాయితీగా ప్రేమించిన యువతి, చివరి నిమిషంలో మాట తప్పి, వేరే అబ్బాయిని వివాహం చేసుకోవడానికి ఒప్పుకోవడంతో శ్రీకాంత్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఆమె పెళ్లికి సరిగ్గా ఒక రోజు ముందు, అంటే ఈ నెల 6వ తేదీన, శ్రీకాంత్ పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని ఆర్మూర్ లోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడి వాంగ్మూలాన్ని కూడా తీసుకున్నారు. అయితే, పరిస్థితి విషమించడంతో శ్రీకాంత్‌ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నవంబర్ 27వ తేదీన శ్రీకాంత్ తుదిశ్వాస విడిచాడు. శ్రీకాంత్ మరణంతో కోపోద్రిక్తులైన అతడి కుటుంబసభ్యులు తమ కుమారుడి ఆత్మహత్యకు కారకులైన యువతి మరియు ఆమె కుటుంబంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం రాత్రి యువతి ఇంటిపై దాడికి దిగారు. పోలీసులు 20 రోజుల క్రితం నామమాత్రంగా కేసు నమోదు చేసుకుని పట్టించుకోలేదంటూ తీవ్రంగా ఆరోపించారు.

శుక్రవారం రోజున యువకుడి కుటుంబానికి మద్దతుగా గ్రామస్థులు మృతదేహంతో పాటు వచ్చి ఠాణాను ముట్టడించడానికి ప్రయత్నిం చారు. పోలీసులు వారిని నిలువరించారు. దీంతో ఆగ్రహించిన గ్రామ స్థులు, మృతదేహం ఉన్న ఫ్రీజర్‌ను బలంగా పోలీసు వాహనంపైకి ఎక్కించి ధర్నాకు దిగారు. చివరకు ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని, వారితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు శాంతించారు.

- (సి.హెచ్.ప్రతాప్)

## ప్రతి ఒక్కరు హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: ఉమా గౌరి

**మేడ్చల్, నేడు బ్యూరో:** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అందరు హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్: ఉమా గౌరి అన్నారు. అలాగే, ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కూడా ఆమె పేర్కొన్నారు. కమ్యూనిటీ స్థాయిలో అందరికి విస్తృతంగా హెచ్.ఐ.వి పట్ల అవగాహన కల్పించాలని, అపుడే జిల్లాలో ఎయిడ్స్ బారిన పడే వారి సంఖ్య తగ్గించగలమని తమ మెడికల్ సిబ్బందికి సూచించారు. ఈ విషయంలో ఫీల్డ్ సిబ్బంది, ఐసీటీసీ, ఎన్.జీ.వోల సేవలు అభినదనీయం అని అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ డే ను పురస్కరించుకొని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, ఘాట్కేసర్ లోని నీలిమ ఇన్ స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్, అనురాగ్ యూనివర్సిటీ సహకారంతో విద్యార్థుల ర్యాలీ అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య







ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్: శ్రీదేవి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ స్థితిని వివరించారు. కాలేజీ డీన్ డాక్టర్: లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ, ఇక్కడ కాలేజీలో ఈ కార్యక్రమం నిర్వహించడం విద్యార్థులకు హెచ్. ఐ.వి, ఎయిడ్స్ పైన అవగాహన కల్పించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. తరువాత హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పైన పోస్టర్ మేకింగ్, వ్యాసరచన పోటీల్లో గెలిచిన విద్యార్థులకు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ కార్యక్రమంలో ప్రతిభ కనపరచిన ఐ.సి.టి.సి స్టాఫ్, ఎన్జీవో లకు మొమెంటోస్, సర్టిఫికెట్స్ ప్రధానం చేసి, సత్కరించారు. హెచ్.ఐ.వి ఫ్రీ ఇండియా అనే ప్రతిజ్ఞతో, ఐ.ఈ.సి ఎగ్జిబిషన్ స్టాల్స్ విజిట్ తో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్: సత్యవతి, డాక్టర్: లావణ్య, డిప్యూటీ డెమో ఆఫీసర్ వసంత రెడ్డి, నారపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్: శోభన, డి.పి.ఎం.ఓ సింహారాజ్, మెడికల్ కాలేజీ విద్యార్థులు, స్టాఫ్, ఐ.సి.టి.సి ఫెసిలిటేటర్స్, ఎన్.జీ.ఓ లు, స్టాఫ్ పాల్గొన్నారు.

## దీక్ష దివాస్‌లో బాజిరెడ్డి గోవర్ధన్

### ఉపఎన్నికలు వస్తే పోచారం ఓటమి ఖాయం




**కామారెడ్డి జిల్లా , నవంబర్ 29 నేడు న్యూస్ బ్యూరో :** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దీక్ష దివాస్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ బాన్సువాడ లో బీఆర్ఎస్ జెండా ఎగర వేయడం ఖాయమే: బాన్సువాడ, నవంబర్ ౨ తెలంగాణ ఉద్యమ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడింది కేసీఆర్ ఒక్కరేనని, విద్యార్థుల త్యాగమే తెలంగాణకు నీడనిచ్చిందని ఆయన గుర్తుచేశారు. ఉపఎన్నికలు వచ్చినట్లయితే బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఓటమి తప్పదని, బీఆర్ఎస్ గెలుపు ఖాయం అని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థులు అధికంగా విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూడున్నర దశాబ్దాలుగా అధికారంలో ఉన్నా, బాన్సువాడకు అభివృద్ధి ఏం చేశారో పోచారం చెప్పాలని బాజిరెడ్డి ప్రశ్నించారు. ఇష్టానుసారంగా అధికారులను బెదిరించి బదిలీలు చేయించడం, తాను చెప్పిందే జరిగేలా అన్ని శాఖలను గుప్పెట్లో పెట్టు కున్నారని ఆయన విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకో కుండా తన కుటుంబానికి పెత్తనం ఇస్తున్నారని బాజిరెడ్డి మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చూపిన త్యాగం, నాయకత్వం ఫలితంగానే ఈ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. 2023లో బీఫమ్ గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి% ఆయనను రాజకీయం నేర్పిన కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచారని, కష్టకాలంలో అండగా నిలిచిన నాయకుడిని వదిలేశారని బాజిరెడ్డి విమర్శించారు. దీక్ష దివస్ కార్యక్రమంలో ఉద్యమ కారులు మలి దశ ఉద్యమ కారుల జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్, మండలం అధ్యక్షులు గజేవర్ చందు, మీడియా జిల్లా కన్వీనర్ దండు విజయ్ కుమార్, కాల్వ శామ్, రాజు, గంగారాం, మహేష్, తదితరులకు ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ జరిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జుబేర్, అంజిరెడ్డి తో సాయిలు రమేష్ గణేష్ పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## భాజపాలో చేరిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పాలకుర్తి, నేడు న్యూస్:** కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈరవెన్ను గ్రామ మాజీ సర్పంచ్ ముస్కు చంద్రబాబు తోపాటు శాతాపురం దుబ్బ తండాకు చెందిన గుగులోతు రవీందర్ మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ ,జిల్లా నాయకులు దొంగరి మహేందర్ ల ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు చౌద రమేష్,రాష్ట్ర పార్టీ నాయకులు దశమంత్ రెడ్డి, కేవీఎల్ ఎన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు చౌద రమేష్ మాట్లాడుతూ మరికొన్ని గ్రామాల నుండి కూడా పార్టీలో చేరడానికి నాయకుల సిద్ధంగా ఉన్నారని వారిని ఆహ్వానించి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని,భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి తో పాటు, దేశాభివృద్ధికి పాటుపడుతుందని, ఈ విషయం గ్రహించి ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకులను ప్రజాప్రతినిధులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రతి గ్రామంలో వార్డు సభ్యులతో పాటు సర్పంచ్ లుగా పోటీ చేసి గెలుపొందాల ని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, కాసోజు సమ్మయ్య చారి, తాజా మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, మాజీ ఎంపీటీసీ అనుములఎల్లయ్య,సుధాకర్,ఉప్పలయ్య,పోషయ్య తదితరులు పాల్గొన్నారు.



## దళితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

- వారికి అన్ని విధాల సహకరిస్తాం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- మూసాపేటలో కబ్జా కు గురైన దళితుని భూమిని సందర్శించిన చైర్మన్

**మేడ్చల్, నేడు బ్యూరో:** ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడమే కాకుండా వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మేడ్చల్ జిల్లా కూకట్ పల్లి మండలంలోని మూసాపేట్ దాయరగూడలో సర్వే నెంబర్: 155 లో కబ్జా అయిన దళితుల స్థలాన్ని చైర్మన్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని, వారికి అన్ని విధాల సహకరిస్తామని అన్నారు. కోర్టు కేసులో ఉన్న భూ వివాద స్థలాన్ని హైడ్రా అధికారులు దౌర్జన్యంగా కబ్జా చేసి, ఫెన్సింగ్ వేశారని ఎస్సీ, ఎస్టీ బాధితులు కమిషన్ చైర్మన్ కు విన్నవించుకున్నారు. చైర్మన్ స్పందిస్తూ 50, 60 సంవత్సరాల నుండి ఉంటున్న వారి పూర్వీకులు స్థలాన్ని కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ హైడ్రా అధికారులు దౌర్జన్యంగా స్థలాన్ని కబ్జా చేయడం అన్యాయం అన్నారు. దళితులకు అన్యాయం చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, హైడ్రా, హెచ్ఎండిఏ అధికారులకు నోటీసులు పంపుతామన్నారు. అలాగే, వయోలెన్స్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తామని అన్నారు. బాధితులకు ఎలాంటి నోటీసులు, నష్ట పరిహారం ఇవ్వకుండా స్థలాలను కబ్జా చేసి ఫెన్సింగ్ వేసినందుకు సంబంధిత అధికారులకు నోటీసులు పంపుతామని కూడా ఆయన వెల్లడించారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని, వారి భూమిని వారికి ఇప్పిస్తామని చైర్మన్ భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో మల్కాజిగిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి జి.వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పద్మజ, స్థానికులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా, నవంబర్ 29 నేడు న్యూస్ బ్యూరో:** చిన్న మల్లారెడ్డి లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సందర్శించారు. వరి కొనుగోలు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, అధికారులతో వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు ను వేగవంతం చేయాలని, అవసరమైన టార్పాలిన్ షీట్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, రోజువారీగా ఎన్ని క్వింటాళ్ల వరి లోడింగ్ జరుగుతున్నది అన్న దాని పై పర్యవేక్షణ పెంచాలని ఐకెపి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. వరి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ఏపిఎం మెప్మా శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా, నవంబర్ 29 నేడు న్యూస్ బ్యూరో:** జిల్లా కేంద్రం లోని చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. జిల్లాలో మొదటి విడత నామినేషన్ ప్రక్రియ ఈ రోజుతో ముగియనున్న నేపథ్యంలో, శనివారం జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ నేటితో 29వ తేదీతో మొదటి విడత ముగియనున్నదని అన్నారు. 30వ తేదిన ప్రాథమిక పరిశీలన నిర్వహించడం జరుగు తుందన్నారు. నామినేషన్ కోసం వచ్చే అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి క్రమబద్ధంగా స్వీకరించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కార్యాలయంలో తగిన వసతులు ఏర్పాటు చేయాలని సంబంధించిన సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించి అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు.



## భవిష్యత్తులో స్థిరపడేందుకు విద్యార్థి దశ ఎంతో కీలకం

### సైబర్ క్రైమ్ డీసీపీ గిరిరాజు

**మొయినాబాద్ నేడు న్యూస్:** మండలంలోని చిలుకూరు పరిధిలోని ఆరిస్టాటిల్ పీజీ కళాశాలలో శనివారం ఫ్రెషర్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నూతనంగా కళాశాలలో చేరిన సందర్భంగా వారికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సహాంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సంస్క్రతీక కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి. ముఖ్యఅతిథిగా సైబర్ క్రైం డీసీపీ గిరిరాజు పాల్గోని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భారతదేశంలో సైబర్ క్రైంలు పెరిగిపోతున్నాయని.. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీని వల్ల అనేక మంది ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. అనుమానస్పదంగా ఎధైనా సమాచారం వస్తే వెంటనే పోలీసులకు వెల్లడించాలని సూచించారు. విద్యార్థులు బెట్టింగ్లకు దూరం గా ఉండాలని చెప్పారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తును రక్షించుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో స్థిరపడేందుకు విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లోకసాని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



## ఈరవెన్ను సిపిఎం సర్పంచ్ అభ్యర్థిగా తాటికాయల జానీ

**పాలకుర్తి, నేడు న్యూస్:** పాలకుర్తి మండలంలోని ఇరవెన్ను గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ సమావేశం జరిగినది. ఇట్టి సమావేశం నకు కొంతం సాయిలు అధ్యక్షతన వహించగా సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక ఎన్నికలపై సమీక్షిస్తూ మాట్లాడారు. సమావేశంలో సిపిఎం ఇరవెన్ను గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాటికాయల నానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇరవెన్ను గ్రామములో మొట్టమొదటిసారిగా సిపిఎం పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా పోటీకి నిలబెడుతున్నందున పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యతతో కృషిచేసి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. ఇట్టి సమావేశంలో పార్టీ గ్రామ కార్యదర్శి ఎదునూరి మదార్ ,మాసంపల్లి నాగయ్య, పార్టీ సభ్యులు మహమ్మద్ అఖిల్ పాష ,తాటికాయల అనిల్, దేవా, కొంతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ చరిత్రలో సువర్ణాధ్యాయం

- పీర్జాదిగూడ నగరంలో ఘనంగా దీక్షా దివాస్
- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

**పీర్జాదిగూడ, నేడు న్యూస్:** తెలంగాణ చరిత్రలోనే కెసిఆర్ దీక్ష సువర్ణాధ్యాయంగా మిగిలిపోతుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్



పరిధిలో శనివారం దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీర్జాదిగూడ నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్తూపానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న తాను సచ్చినా తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తానని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొన్నారని తెలిపారు. తన చావును సైతం లెక్కచేయకుండా నీళ్లు, నిధులు, నియామకాల కోసం, తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడం కోసం, ఆంధ్ర వలస వాదులపై అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విరామం ఎరగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా యోధుడుగా పేరు పొందారన్నారు. నేటి తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి రాష్ట్రంలోని గోదావరి నది ప్రవాహాన్ని వొడిసిపట్టి కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులను నిర్మించి బీడు భూములను సైతం పచ్చని పొలాలుగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపి సస్యశ్యామలం చేసి పంటలకు అందించిన అపర భగీరథుడుగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారని, గడిచిన10 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వలో అన్ని వర్గాలప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని మాజీ మంత్రి మల్లారెడ్డి కొనియాడారు. నాడు తెలంగాణ కోసం కేసీఆర్ స్ఫూర్తితో పీర్జాదిగూడలో అనేకమంది ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొని అనేక కార్యక్రమాలను చేసి లాటి చార్జీలకు, కేసులకు భయపడకుండా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరు మహేష్, నాయకులు లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు



మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాష, జావిద్ ఖాన్, బాలరాజు, యాసరం శ్రీనివాస్, కిరణ్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, జోగి రెడ్డి, శంకర్ గౌడ్, శ్రీరాములు గౌడ్, ప్రసాద్, మల్లం వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్, రాధాకృష్ణన్ రావు, జగన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీను, అశోక్ రెడ్డి, సోమేష్ గౌడ్, లింగారెడ్డి, అమర్ పటేల్, కృష్ణమూర్తి, అంజయ్య, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, శివరాజ్, అశోక్ రెడ్డి, సమ్మయ్య, కిరణ్ గౌడ్, ఉద్యమకారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కళాకారులు, మహిళలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి వెంకటరామి రెడ్డి

**ఉప్పల్, నేడు న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకటరామిరెడ్డి అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ రామంతపూర్ లో జర్నలిస్టులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే జర్నలిస్టులకు ఎలాంటి సదుపాయాలు దక్కకుండా పోయాయని అన్నారు. జర్నలిస్టుకు దక్కాల్సిన అక్రిడేషన్ కార్డుల విడుదలపై జాప్యం చేయడం తగదన్నారు. ఆరోగ్య స్కీం, ఇండ్లపట్టాల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యతరగతికి చెందిన కుటుంబాలకు చెందినవారే జర్నలిజంలో ఎక్కువగా



ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డిసెంబర్ 3న చేపడుతున్న ధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా హెల్త్ కమిటీ కన్వీనర్ కొలనుపాక చంద్రమౌళి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు పల్ల మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు సురేష్ ధూపాటి, వేముల తిరుపతిరెడ్డి, కె. నరోత్తం రెడ్డి, ఎం. అశోక్, యాదగిరి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు స్టాలిన్, నరేందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉనికి కోసమే బీఆర్ఎస్ దీక్ష దివాస్..

### కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



**మొయినాబాద్ నేడు న్యూస్:** తెలంగాణ కోసం 2009 కేసీఆర్ చేసిన దీక్ష పూర్తిగా బూటకం, ఆయన వల్ల తెలంగాణ రాలేదని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ ఆరోపించారు. ఆయన శనివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. ఉనికి కోసమే బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆత్మబలిదానాలు చూసి చలించిపోయి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఉనికి కాపాడుకోవడానికే దీక్ష దివాస్ పేరుతో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ను రాజేంసేందుకు ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. దీక్ష దివస్ మానుకొని సోనియాగాంధీకి పాలాభిషేకం చేయాలని హితవుపలికారు. 2009లో మూడు రోజులకే కేసీఆర్ దీక్ష విరమించారు. విద్యార్థి సంఘాల నుంచి వ్యతిరేకత రావడంతో పోరాటం కొనసాగించారని పేర్కొన్నారు. ఉద్యమంలో అన్ని వర్గాల వారు పాల్గొన్నట్లు గుర్తుచేశారు. ఇప్పుడు బీఆర్ఎస్ శఖం ముగిసిందని కేసీఆర్ కు అర్థమైందని.. దీక్ష దివాస్ పేరిట సెంటిమెంట్ రాజేసి ప్రజలను మోసం చేయడానికి ఆ పార్టీ సిద్ధమైందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి ఘోరపరాభవం తప్పదని చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన లక్ష్మణ్ తండాకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**దేవరుప్పుల నేడు న్యూస్ :** స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండలం,లక్ష్మణ్ తండా గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత తమను ఆకట్టుకుందని,అందుకే ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నట్టుగా



తెలిపారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు, కొత్తగా చేరిన నాయకులు చురుకుగా కృషి చేయాలని,ప్రజలకు చేరువగా సేవలందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి



**కారేపల్లి, నేడు న్యూస్:** సింగరేణి మండలం బొక్కల తండాలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన అజ్మీర బావు సింగ్-సువాలి దంపతుల చిన్న కుమారుడు అజ్మీర విజయ్ (24) విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం తిరుమలాయపాలెం ప్రాంతంలో పెళ్లి వేడుక కోసం డెకరేషన్ పనులు చేస్తుండగా, ప్రమాదవశాత్తు 33/11 కేవీ విద్యుత్ లైనుకు ఐరన్ పైప్ తగలడంతో విజయ్ క్షణాల్లోనే షాక్కు గురయ్యాడు. వెంటనే అక్కడినుంచి స్థానికులు తొందరగా ఆసుపత్రికి తరలించినా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు.అకాల మరణం కుటుంబంలో పండుగను విషాదంగా మార్చింది. కళ్ల ముందే పెరుగుతున్న కొడుకు ఒక్కసారిగా మృత్యువాత పడటంతో తల్లిదండ్రులు, సోదరులు, బంధువులు బోరున విలపిస్తున్నారు. గ్రామం మొత్తానికి శోకసంద్రంగా మారింది.

## నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక

**గుండాల నేడు న్యూస్:** గుండాల మండలం సీతారాంపురం గ్రామం లో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడుగా బోరం వెంకట్ రెడ్డి నీ ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ మరియు గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈరసరపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో సీతారాంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లను అధిక మెజార్టీతో కైవసం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ ఐక్యతతో పనిచేసి సీతారాంపురం గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి నూనేముంతల వెంకటే



శ్వర్లు కాలి వెంకన్న పాల సంఘం చైర్మన్ మల్లిపెద్ది సోమిరెడ్డి మచ్చ మల్లారెడ్డి మల్లిపెద్ది సురేందర్ రెడ్డి మొగిలిపాక రామ్ నరసయ్య వలందాస్ ప్రభాకర్ కేమెడీ ఉపేందర్ మల్లెపాక నరేష్ మొగిలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవార్చుకోవాలి

- చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రదాన అర్చకులు రంగరాజన్
- ఘనంగా మహేందర్ యాదవ్ 18వ పడిపూజ

**మొయినాబాద్, నేడు న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవార్చుకోవాలని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రదాన అర్చకులు సీఎస్. రంగరాజన్, ప్రముఖ గురువు ఆదిత్య పరాశ్రీ స్వామిజీలు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ వార్డులో గ్రామానికి చెందిన మహేందర్ యాదవ్ గురుస్వామి 18సార్లు అయ్యప్ప మాలధరణ చేసిన సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలు, పండ్లతో ప్రత్యేక అహషేకం, అలంకరణ చేసి పంచహారతులు ఇచ్చారు. అనంతరం 18 మెట్లపై కర్పూరాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ చౌరస్తా అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా సీఎస్. రంగరాజన్, ప్రముఖ గురువు ఆదిత్య పరాశ్రీ స్వామిజీలు



మాట్లాడుతూ.. అయ్యప్ప దీక్ష అనేది ఎంతో పవిత్రమైనదని చెప్పారు. హిందువులను ఐక్యం చేసేందుకు ఈ దీక్ష ఎంతో దోహదపడుతుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా సాగే ఈ దీక్షకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాకతను అలవార్చుకోవాలని తెలిపారు. అయ్యప్పస్వామి పూజ కార్యక్రమాన్ని నగరంలోని గుడిమల్కాపూర్ ప్రాంతానికి చెందిన కేశవ్ గురుస్వామి అధ్వర్యంలో జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో జిల్లాలోని వివిద ప్రాంతాల నుంచి అయ్యప్పభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి గురుస్వామితో పాటు భక్తులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

**జవహర్‌నగర్, నేడు న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి ద్రోహి అని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోళ్ల ఫారం బస్ స్టాప్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుండా జీవో 46 ద్వారా తెలంగాణ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కేవలం 17 శాతం మాత్రమే ఇచ్చి బీసీలను మోసం చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ పోలీసులు బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పూచికత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, బిజెపి జిల్లా నాయకులు కావలి మహేందర్ యాదవ్, ఉడుత సంతోష్ గుప్తా, బిజెపి జవహర్ నగర్ ఈస్ట్ డివిజన్ అధ్యక్షులు కర్లపూడి జోగారావు, నాయకులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, సందీప్ ముదిరాజ్, కోమాకుల రాజు, రాకేష్, లక్ష్మిరెడ్డి, రాజేశ్వరి, బొమ్మ యాదగిరి, శ్రీధర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ చేపట్టిన దీక్ష దివాస్ దేశ చరిత్రలో నిలిచిపోతుంది

**బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య**

**జవహర్ నగర్, నేడు న్యూస్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ కార్యక్రమం దేశ చరిత్రలో నిలిచిపోతుందని బిఆర్ఎస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షుడు భాష వోని కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్యాలు అన్నారు. శనివారం దీక్ష దివస్ కార్యక్రమం సందర్భంగా జవహర్ నగర్ లోని చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని అన్నారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. అనంతరం గండి మైసమ్మలోని తెలంగాణ భవన్ కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆలూరి రాజశేఖర్, జవహర్ నగర్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు వల్లపు రవి, ఆలూరి సంగీత రాజశేఖర్, కో ఆప్షన్ సభ్యురాలు శోభా రెడ్డి, నాయకులు జిట్ట శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ చారి, తాటికొండ శ్రీరాములు, సత్యనారాయణ, బిర్రు ఎల్ల స్వామి, కూటికంటి వెంకటేష్, సోమయ్య గౌడ్, పంతంగి సిద్ధులు యాదవ్, బండి నవీన్ గౌడ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్..



**పరకాల నేడు న్యూస్ :** వరంగల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, వేయి స్తంభాల గుడి పునర్నిర్మాణం,కాజీపేట రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్,రామప్ప దేవాలయం అభివృద్ధి తదితర పనులపై సమీక్ష నిర్వహించడానికి వరంగల్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ కలిసి భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలలో వారితో పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు

**కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్**

**జవహర్‌నగర్, నేడు న్యూస్ :** కాప్రా మండల పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన నిర్దాక్షిణ్యంగా కూల్చివేతలు చేపడతామని కాప్రా మండల తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో తహసిల్దార్ ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలను చేపట్టారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్లు 322, 631,633, లలో నిర్మించిన అక్రమ కట్టడాల తో పాటు లక్ష్మీ నరసింహ కాలనీలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని జెసిబి సహాయంతో నిలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదన్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.



## రోడ్డు కోసం రేగులగూడెం గ్రామస్తుల ఆందోళన

**కారేపల్లి, నేడు న్యూస్:** కంకరతేలిన రహదారిపై నిత్యం నరకయాతన పడుతున్నామని, ప్రజాప్రతినిధులు–అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. 2006లో ప్రధానమంత్రి సడక్ యోజన కింద కారేపల్లి రైల్వే గేట్ నుండి అనంతారం మీదుగా గోవింద్‌తండా వరకు బీటీ రోడ్డు మంజూరైంది. అయితే గుత్తేదారు పనులు మధ్యలోనే ఆపివేయడంతో రైల్వే గేట్ నుండి అనంతారం వరకూ దాదాపు 2 కిలోమీటర్ల రహదారి ఇప్పటికీ బీటీ కాలేదు. రెండు దశాబ్దాలుగా ఈ కంకరతేలిన రహదారిపై 10 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటాన్ని గ్రామస్తులు బాధతో పేర్కొన్నారు. అనంతారం నుండి గోవింద్‌తండా వరకు తర్వాత కాలంలో బీటీ అయినప్పటికీ, రైల్వే గేట్ నుంచి అనంతారం వరకు మాత్రం పనులు పూర్తి చేయకపోవడమే ప్రభుత్వం, అధికారులు ఏజెన్సీ గ్రామాలపై చూపుతున్న వివక్షత అని వారు తీవ్రంగా విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లుఎవరికి వినతులు ఇచ్చినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించి రోడ్డు పనులు ప్రారంభించాలనే వారు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈసం ఐలయ్య, పిట్టల వెంకటేశ్వర్లు, ఆవుల కృష్ణసాగర్, రెడ్డిబోయిన రాంకోటి, ఆవుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# పల్లవి ఇంటర్నేషనల్ కీసర స్కూల్‌లో ఘనంగా ఎకో ఇన్నోవేషన్స్

- ఇంటర్ స్కూల్ పోటీల్లో పాల్గొన్న 15 పాఠశాలలు నుంచి 200 మంది విద్యార్థుల పార్టిసిపేషన్
- విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం






**మేడ్చల్, నేడు బ్యూరో:** మేడ్చల్ జిల్లా కీసర కేంద్రంలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ బ్రాంచ్ లో ఎకో ఇన్నోవేషన్స్ ఇంటర్ స్కూల్ కాంపిటీషన్ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలత చన్నప్రగడ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ సుశీల్ కుమార్, డాక్టర్: సన్నీ అగర్వాల్ ఆటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ సీఈవో , గౌరవ అతిథిగా డాక్టర్: శృతి భార్గవ చౌబె ( శ్రీనిధి అసిస్టెంట్ సీ.ఈ.వో ) లు హాజరయ్యారు. ముఖ్య అతిథులు దీప ప్రజ్వలన చేశారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో స్వాగతం పలికారు.

**పోటీల్లో పాల్గొన్న పాఠశాలలు:**

ఈ ఎకో ఇన్నోవేషన్స్ ఇంటర్ స్కూల్ పోటీలలో 15 పాఠశాలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ కీసరతో పాటు, పల్లవి మోడల్ స్కూల్ అల్వాల్, పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదరుల్, డిస్కవరీ వోక్స్ పబ్లిక్ స్కూల్,ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్, రెకెల్ ఫోర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ శాంతి నికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ సైనిక్ పురి, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్, శ్రీ వైష్ణవి హై స్కూల్, సిద్దిస్ పాఠశాల, సంస్కృతి కిడ్స్ మొదలైన పాఠశాలలు, జూనియర్ స్థాయిలో 5,6 తరగతుల విద్యార్థులు, సీనియర్ స్థాయిలో 7, 8 తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రదర్శనలు ఇలా:**

ఈ పోటీలలో విద్యార్థులు తక్కువ ఘర్షణతో పనిచేసే అయస్కాంత లివిటేటింగ్ విండ్ మిల్, రేయింగ్ రోబోట్ గ్రీన్ టెక్నాలజీ, మెట్రో స్టేషన్ లో డ్రోన్, క్రాస్ ఐ లాంటి అద్భుతమైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు తమ ప్రాజెక్ట్స్ గురించి సందర్శకులకు సంక్షిప్తంగా వివరించారు.

**ప్రదర్శనలు అద్భుతం ... సన్నీ అగర్వాల్ :**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన డాక్టర్: సన్నీ అగర్వాల్ ప్రసంగిస్తూ, ఈ ఎకో ఇన్నోవేషన్స్ ఇంటర్ స్కూల్ కాంపిటేషన్సులో అన్ని పాఠశాలల నుంచి పాలు పంచుకున్న విద్యార్థులందరూ అద్భుతమైన ప్రదర్శన కనబరిచారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు సృజనాత్మకత, ఆవిష్కరణల పైననే ఆధారపడి ఉంటుందన్నారు. కేంద్రీకృత సవాళ్లలో పోటీ తత్వం ఉండాలని డాలని సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాలుపంచుకున్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

**కృతజ్ఞతలు చెప్పిన ప్రిన్సిపాల్:**

పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్శకులకు, హాజరైన పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులందరికీ, కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల సిద్ధతలో భాగంగా కారేపల్లిలో పోలింగ్ సిబ్బందికి విస్తృత శిక్షణ



**కారేపల్లి, నేడు న్యూస్ :** గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు–2025 ఏర్పాట్లలో భాగంగా ప్రీసైడింగ్, పోలింగ్ అధికారులు ఎన్నికల సిబ్బందికి శనివారం కారేపల్లి వైయస్సార్ ఫంక్షన్ హాల్‌లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి. శ్రీనివాస్, ఏపీవో రవీందర్, ఆర్‌పిఓ రాజేష్, ఎంఈఓ జయరాజ్ పాల్గొని ఎన్నికల నిర్వహణపై మార్గదర్శకాలు ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియ, బ్యాలెట్ బాక్స్ నిర్వహణ, నియమ నిబంధనలు, స్టేషన్ వారీ విధులపై పూర్తి వివరాలు అందించారు. పారదర్శక ఎన్నికల నిర్వహణకు నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం, స్టేషన్ వారీ బాధ్యతలు, ఫార్మాలిటీల పూర్తి చేయవలసిన విధానాలు శిక్షణలో వివరించబడ్డాయి. టీచింగ్, నాన్–టీచింగ్, అంగ న్వాడి, వ్యవసాయ విభాగాలకు చెందిన మొత్తం 470 మంది సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పొందారు. మండల అధికారుల సమన్వయంతో శిక్షణ విజయవంతంగా ముగిసింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలతో అదనపు కలెక్టర్ సమీక్ష

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**



**మేడ్చల్, నేడు బ్యూరో:** జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలతో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, డీ.ఎస్.వో శ్రీనివాస్ రెడ్డి, డీ.సీ.వో వెంకట్ రెడ్డి, ఏ.వో సుజాత లతో కలిసి సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా, అదనపు కలెక్టర్ ప్రస్తుత కొనుగోలు కేంద్రాల్లోని పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీలపై సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా, ట్యాబ్ ఎంట్రీలు ఆలస్యమవడం వల్ల రైతుల చెల్లింపులు ప్రభావితమవుతున్నందున, ప్రతి ఎంట్రీను అదే రోజు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏ కేంద్రంలోనైనా నిర్లక్ష్యం లేదా అజాగ్రత్త వహించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలానే, రైతులకు 48 గంటల్లోపు చెల్లింపులు తప్పనిసరి అన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఇన్చార్జీలకు సూచించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని అమ్ముకునేలా, ప్రతి కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలన్నారు.







## శ్రీ విద్యా విహార్ పాఠశాల శిక్షణ బేస్

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**మేడ్చల్ నేడు బ్యూరో:** శ్రీ విద్యా విహార్ పాఠశాల విద్యార్థులలో ఆత్మ జిజ్ఞాసను, బాధ్యతగల పౌరసత్వాన్ని పెంపొందించడంలో విశేషమైన శ్రద్ధ వహిస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. శనివారం ఘట్కేసర్ మండలం అన్నోజిగూడ లోని శ్రీ విద్యా విహార్ పాఠశాల వార్షికోత్సవానికి రాష్ట్ర గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, భారతదేశాన్ని శక్తివంతమైన, చైతన్యవంతమైన దేశంగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి దృక్పథానికి అనుగుణంగా ఈ పాఠశాల ముందుకు సాగుతుందన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు ముఖ్యంగా ఈ వేదికకు తన సాన్నిధ్యంతో ఉత్సాహం, ఉద్వేగం నింపిన మా చిన్నారులకు నా హృదయపూర్వక వందనాలు అని గవర్నర్ పేర్కొన్నారు.



## లైసెన్స్ లేని వ్యాపారిపై జరిమానా

**రైతులు జాగ్రత్తగా ఉండాలని ఏఎంసీ కార్యదర్శి నరేష్‌కుమార్ సూచన**

**కారేపల్లి, నేడు న్యూస్:** లైసెన్స్ లేకుండా ధాన్యం వ్యాపారం చేస్తున్న వ్యాపారిపై మార్కెట్ అధికారులు చర్యలు తీసుకున్నట్లు ఇల్లందు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) కార్యదర్శి నరేష్‌కుమార్ తెలిపారు. ఖమ్మంకు చెందిన వ్యాపారి కే. వెంకటరమణ గ్రామాలలో లైసెన్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తుండగా మార్కెటింగ్ సిబ్బంది పట్టించారు. వ్యాపారిపై మార్కెట్ ఫీజు రూ. 2,800తో పాటు రూ. 10,000 జరిమానా విధించినట్లు కార్యదర్శి వెల్లడించారు. వ్యాపారం చేయాలంటే తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ లేకుండా కొనుగోళ్లు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. రైతులు లైసెన్స్ లేని వ్యాపారులకు పంట అమ్మి నష్టపోకూడదని, మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది సీహెచ్. లక్ష్మయ్య, జీ. రంజిత్, వై. మధు, ఐ. సందీప్, ఈ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

- ఆ బస్సులను తక్షణం పక్కన పెట్టేయండి
- రాష్ట్రాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశం

**న్యూఢిల్లీ, నవంబరు 29 :** ఇటీవల స్లీపర్ బస్సుల కారణంగా జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ రంగంలోకి దిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను తక్షణం పక్కనపెట్టేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ మార్గదర్శకాల ప్రకారం.. ఏఐఎస్:052, ఏఐఎస్:119 నిబంధనల మేరకు వాహనాలు ఉండేలా రిజిస్ట్రేషన్, రెన్యూవల్ సమయంలో చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి. బస్–బాడీ బిల్డింగ్ సంస్థలు, వాహనాల ఆపరేటర్లు నిబంధనలను అతిక్రమించకుండా కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. వాహనాల భద్రతకు సంబంధించి సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు (సీఐఆర్‌టీ) మార్గదర్శకాలను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అమలు చేయాలి. ఎమర్జెన్సీ సమయాల్లో అడ్డంకిగా మారే అవకాశం ఉన్న బస్సులోపలి ఏర్పాట్లను తొలగించాలి. అవసరమైన మేరకు బస్సులను రికాల్ చేసి మార్పులు చేసేలా మార్గదర్శకాలు జారీ చేయాలి. మోటార్ వాహన చట్టం, ఏఐఎస్ ప్రమాణాల ఉల్లంఘనలకు బస్సు తయారీదారులతో పాటు అధికారులు కూడా బాధ్యులు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాద ఘటనల్లో బాధితులకు సహాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ వద్ద ఫిర్యాదు దాఖలైంది. నిబంధనల అతిక్రమణ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఇది జీవించే హక్కు ఉల్లంఘనేనని తెలిపారు. దీంతో.. ప్రమాదానికి గల కారణాలపై అధ్యయనం నిర్వహించాలని సీఐఆర్‌టీని ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశించింది.

## ఒకే కుటుంబంలో తీరని విషాదం

- అంతుచిక్కని వ్యాధితో ముగ్గురు బాలల మృతి
- ఘటనతో అప్రమత్తం అయిన అధికార యంత్రాంగం
- గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి పర్యవేక్షణ

**లక్నో, నవంబర్ 29 :** ఉత్తరప్రదేశ్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తీవ్ర జ్వరంతో బాధ పడుతూ గంటల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన ఆ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. నెబువా నౌరంగియా బ్లాక్‌లోని గులార్హియా తోలా గ్రామంలో వరుసగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వారి మృతికి కారణాలు తెలియరాలేదు. పింటు గౌర్ అనే వ్యక్తి కుమార్తె మంజు(7) వారం క్రితం అనారోగ్యానికి గురైంది. స్థానిక వైద్యుడి వద్ద చికిత్స అందించినప్పటికీ బాలిక కోలుకోలేదు. ఈ క్రమంలో మరో ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకే గౌర్‌కు చెందిన చిన్న కుమార్తె ఖుషి (3), కుమారుడు కృష్ణ (5) కూడా జ్వరంతో మృతి చెందారు. ముగ్గురు చిన్నారుల మృతి నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వీరి మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి.. గ్రామంలోని మిగిలిన పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. దర్యాప్తు అనంతరం పిల్లల మృతికి గల కారణాలు వెలువడతాయన్నారు. ఆరోగ్యశాఖ బృందం ఇప్పటివరకు గ్రామంలో 57 మంది పిల్లలకు మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించినట్లు ఓ అధికారి తెలిపారు. అవసరమైన వారికి మందులు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి గల కారణాలను. నీటి నమూనాలను పరిశీలిస్తున్నారు. అలాగే ఆహార పదార్థాలపైనా ఆరా తీస్తున్నారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధర..

బంగారం, వెండి ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు భారీగా పెరిగాయి. పసిడి రూ.1.30 లక్షల పైనే పలుకుతుండగా.. వెండి కిలో రూ.1.80 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శనివారం మధ్యాహ్నానికి 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర 1,32,900గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,000 ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. కిలో వెండి ధర ఏకంగా రూ.1,79,100కు చేర-ువైంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్ నెల పాలసీ కమిటీ భేటీలో వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు ఈ లోహాలకు ఉన్నపలంగా డిమాండ్ పెంచాయి. దీంతో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,210 డాలర్ల ఎగువన ట్రేడవుతోంది. వెండి సైతం రికార్డు గరిష్ఠాలకు చేరింది. 56.78 డాలర్ల వద్ద కొనసాగుతోంది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్ ఫిబ్రవరి డెలివరీ ఔన్సు 4,255 డాలర్లుగా ఉంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగా బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయని అనలిస్టులు పేర్కొంటున్నారు.








## స్మృతి, పలాశ్‌ల వివాహం రద్దంటూ పుకార్లు

- ఒక్క ఎమోజీతో చెక్ పెట్టిన ఇరువురు
- త్వరలోనే పెళ్లి అంటూ కుటుంబ సభ్యుల వెల్లడి

**ముంబై, నవంబర్ 29 :** భారత మహిళల జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడిన క్రమంలో అనేక పుకార్లు షికారు చేస్తున్నాయి. వీరి వివాహం మొత్తానికే రద్దయ్యిందన్న వార్తలు ప్రచారం సాగాయి. వారు వివాహాన్ని పూర్తిగా రద్దు చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్తలకు స్మృతి-పలాశ్ దిష్టి రక్ష ఎమోజీతో చెక్ పెట్టారు. వారిరువురూ తాజాగా తమ ఇన్‌స్టాగ్రామ్ బయోలో దిష్టి రక్ష ఎమోజీని చేర్చుకున్నారు. దీంతో వారిరువురి మధ్య ఎటువంటి సమస్యలు లేవనే విషయంపై స్పష్టతనిచ్చినట్లైంది. ఇటీవల ఆమె ఇన్‌స్టా ఖాతాలో పెళ్లికి సంబంధించిన పోస్టులు కన్పించకపోవడం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. పలాశ్‌తో ఎంగేజ్‌మెంట్‌ను ధ్రువీకరిస్తూ.. ఎంగేజ్‌మెంట్ రింగ్‌ను చూపిస్తూ స్మృతి పోస్టు చేసిన వీడియో ఆమె ఇన్‌స్టాలో కనిపించలేదు. ఇదే వీడియోను స్మృతి స్నేహితురాళ్లు జెమీమా, శ్రేయాంక కూడా సోషల్ మీడియా ఖాతాల నుంచి తొలగించడంతో పలాశ్‌కు, ఆమెకు మధ్య మనస్పర్థలు వచ్చాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అదే సమయంలో పలాశ్ ముచ్చల్ మరో మహిళతో మంధానను కించపరు-స్తూ చాట్ చేసినట్లు ఆరోపిస్తున్న స్క్రీన్‌షాట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దీంతో పలు వదంతులు వ్యాపించాయి. శుక్రవారం పలాశ్ తల్లి అమిత, ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ.. ఇప్పుడు అంతా బాగానే ఉందని, త్వరలో వారిద్దరి వివాహం జరుగుతుందని వివరించారు. 'స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ ఇద్దరూ ప్రస్తుతం కష్టాల్లో ఉన్నారు. పలాశ్.. స్మృతిని అర్ధాంగిగా ఇంటికి తీసుకురావాలని కలలు కన్నాడు. నేను కూడా వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకున్నా. ఇప్పుడంతా బాగానే ఉంది. వారిద్దరి వివాహం అతిత్వరలో జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సమయంలో స్మృతి-పలాశ్ ఇన్‌స్టాలో తమ బయోను అప్‌డేట్ చేయడం గమనార్హం. ఈ ప్రకటనతో ఇక పుకార్లకు తెరపడే అవకాశం ఉందని అభిమానులు ఆశిస్తున్నారు.

## రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్‌లాంటి బ్యాటర్లు లేరు : కపిల్ దేవ్



స్వదేశంలో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ 2 - 0 తేడాతో టెస్ట్ సిరీస్ కోల్పోయింది. దీంతో హెడ్‌కోచ్ పదవిలో గౌతమ్ గంభీర్ కొనసాగాలా? వద్దా?.. అలాగే స్పిన్ ఆడే విషయంలో భారత బ్యాటర్ల సమర్థతపై క్రికెట్ విశ్లేషకులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. టెస్ట్ క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అంతర్జాతీయ క్రికెట్ నుంచి రవిచంద్రన్ అశ్విన్ నిష్క్రమణ తర్వాత భారత జట్టు సంధి దశలో ఉంది. ఈ నేపథ్యంలో.. ప్రస్తుతం టీమ్‌ఇండియా సరైన మార్గంలో పయనిస్తోందా? లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత్‌ను 1983 వరల్డ్‌కప్ విజేతగా నిలిపిన అప్పటి జట్టు కెప్టెన్, క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ దీని మీద తన అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ప్రస్తుతం మనం ఎక్కువగా టీ20లు, వన్డే మ్యాచ్‌లు ఆడుతున్నాం. దీంతో బ్యాటర్లు.. బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌లపై బౌలర్లు సంధించే బంతులను ఎదుర్కొనే అవకాశాలు చాలా తక్కువగా వస్తున్నాయి. స్పిన్, పేస్‌కు అనుకూలించే పిచ్‌లపై బ్యాటర్లు చాలా ఓపిక ప్రదర్శించాల్సి ఉంటుంది. అలాగే ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండాలి. ప్రస్తుతం మన దగ్గర క్రీజులో పాతుకుపోయే.. రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్‌లాంటి బ్యాటర్లు లేరు. టెస్టుల్లో బ్యాటింగ్ అంటే క్రీజులో పాతుకుపోవడమే' అని కపిల్ దేవ్ అన్నారు. 'స్పిన్, పేస్‌ను సమర్థంగా ఎదుర్కోవాలంటే ఎంతో నైపుణ్యం ఉండాలి. కానీ టర్న్, బౌన్స్ ఎక్కువగా ఉండే పిచ్‌లపై బ్యాటింగ్ చేయాలంటే చాలా కష్టం. అలాగే ఈ విషయంలో ఫుట్ వర్క్ అనేది చాలా కీలకపాత్ర పోషిస్తుందనే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరిచిపోకూడదు. రిషభ్ పంత్ విషయం మాత్రం వేరు. ఎందుకంటే అతడు సహజ సిద్ధమైన మ్యాచ్ విన్నర్. అతణ్ని డిఫెన్స్ ఆడమని మనం కోరలేం. ఎందుకంటే పంత్ సిక్స్‌లు, ఫోర్లతో విరుచుకుపడి, ప్రత్యర్థి జట్టును కకావికలం చేయగల సమ-ర్థుడు. అలాంటి నైపుణ్యమున్న అతడికి.. మనం నెమ్మదిగా ఆడి 100 బంతుల్లో 20 పరుగులు చేయమని చెప్పలేం' అని కపిల్ దేవ్ పేర్కొన్నారు.

## బుమ్రా వైట్‌బాల్ క్రికెట్ పైనే దృష్టి పెట్టాలి

**రవిచంద్రన్ అశ్విన్**



దక్షిణాఫ్రికాతో భారత్ తరఫున రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడిన జస్‌ప్రీత్ బుమ్రా రేపటి (ఆదివారం) నుంచి ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌కు మాత్రం దూరమయ్యాడు. వర్క్‌లోడ్ నేపథ్యంలో సెలక్టర్లు అతడికి విశ్రాంతినిచ్చారు. దీనితర్వాత ప్రారంభం కానున్న అయిదు టీ20ల సిరీస్‌కు మళ్లీ అతడు జట్టులోకి రానున్నాడు. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్.. కీలక వ్యాఖ్యలు చేశాడు. వైట్‌బాల్ క్రికెట్‌కే బుమ్రా ప్రాధాన్యమివ్వాలని, తప్పదు అనుకుంటేనే టెస్ట్ క్రికెట్ ఆడాలని అతడు సూచించాడు. 'నాకు బుమ్రాతో మంచి అనుబంధం ఉంది. నేను ప్రస్తుతం అతడికి దగ్గరగా ఉంటే.. బుమ్రాకు ఒకటే మాట చెబుతా.. వైట్ బాల్ క్రికెట్‌కే ప్రాధాన్యమివ్వమని సూచిస్తా. మరీ అవసరమైతే తప్ప టెస్ట్ క్రికెట్ ఆడవద్దని చెబుతా. కానీ అతడికి సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడటం అంటే చాలా ఇష్టమనే సంగతి నాకు తెలుసు. అతడు వీలైనంత కాలం టెస్ట్ క్రికెట్ ఆడటానికే మొగ్గు చూపుతాడు. అది చాలా ఛాలెంజింగ్ విషయమని కూడా అతడికి తెలుసు' అని రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్ వేదికగా ఏబీ డివిలియర్స్‌తో చర్చిస్తూ అన్నాడు. 'బుమ్రా టీ20 క్రికెట్ ఆడటాన్ని నేను ఇష్టపడతాను. అతడు అర్థరహిత వన్డేలు ఆడాలని నేను కోరుకోవడం లేదు. టెస్టులు.. అది కూడా విదేశాల్లో జరిగే మ్యాచుల్లోనూ అతడు ఆడాలని కోరుకుంటున్నా. టీమ్‌ఇండియా స్వదేశంలో ఆడుతున్నప్పుడు ఇతర ఫాస్ట్ బౌలర్ల సేవల్ని ఉపయోగించుకోవాలి ' అని అశ్విన్ అన్నాడు. ఏబీ డివిలియర్స్ కూడా అశ్విన్‌ను ఈ విషయంలో సమర్థించాడు. 'ఉపఖండంలో టీమ్‌ఇండియా ఆడే టెస్ట్ మ్యాచ్‌ల్లో బుమ్రా ఆడొద్దు. అతడు కేవలం ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌ల్లో జరిగే టెస్టుల్లోనే ఆడాలి. అలాగే అతడు వరల్డ్ కప్ నేపథ్యంలో వైట్‌బాల్ క్రికెట్ మీద దృష్టి పెట్టాలి' అని సూచించాడు.

## డబ్ల్యూపీఎల్.. పూర్తి షెడ్యూల్ విడుదల



డబ్ల్యూపీఎల్ ఆక్షన్ ఇటీవలే ముగిసిన విషయం తెలిసిందే. ఇందులో భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మ అత్యధిక ధర పలికారు. ఆమెను 3.20 కోట్లతో యూపీ వారియర్స్ ఆర్‌టీఎం కార్డు ఉపయోగించి తీసుకుంది. న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ అమేలియా కెర్‌ను రూ.3 కోట్లకు ముంబయి ఇండియన్స్, భారత ఆల్‌రౌండర్ శిఖా పాండేను రూ.2.40 కోట్లకు యూపీ వారియర్స్, కివీస్ సీనియర్ ప్లేయర్ సోఫీ ఎకిల్‌స్టోన్‌ను రూ.2 కోట్లకు గుజరాత్ జెయింట్స్ తీసుకున్నాయి. ఈ సూపర్‌లీగ్‌కు సంబంధించి తాజాగా పూర్తి షెడ్యూల్ విడుదలైంది. డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ జనవరి 9న ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీముంబయి వేదికగా తొలి మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ వడోదర వేదికగా ఫిబ్రవరి 5న జరగనుంది. డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లన్నీ ఈ రెండు వేదికల్లోనే నిర్వహించనున్నారు. ఈ లీగ్‌లో ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, దిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్.. మొత్తం అయిదు జట్లు పోటీ పడుతున్న విషయం తెలిసిందే.


## పెళ్లంటే నిప్పుతో చెలగాటమే..: ధోనీ వ్యాఖ్యలు వైరల్



టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోని బ్యాట్, వికెట్ కీపింగ్ విన్యాసాలతోనే కాదు.. తన హాస్య చతురతతోనూ అందరినీ ఆకట్టుకుంటాడు. ముఖ్యంగా పెళ్లి గురించి ఆయన పలు సందర్భాల్లో చేసిన సరదా వ్యాఖ్యలు అభిమానుల మోముల్లో నవ్వులు పూయించాయి. ప్రస్తుతం.. ఓ వివాహ వేడుకలో ధోని చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అలాగే అతడు వధూవరులకు కొన్ని సలహాలు, సూచనలు కూడా చేశాడు. 'పెళ్లి మంచిదే. ప్రస్తుతం మీరు వివాహం చేసుకునే హడావుడిలో ఉన్నారు. కొంతమంది నిప్పుతో చెలగాటమాడాలనుకుంటారు. ఉత్కర్ష్ (పెళ్లి కొడుకు) కూడా వారిలో ఒకరు' అని ధోని అన్నాడు. దీంతో అక్కడున్నవారంతా ఒక్కసారిగా నవ్వుల జల్లులు కురిపించారు! 'అయితే నాకు ఈ విషయంలో మినహాయింపు ఉందని అనుకోకండి. నా భార్య కూడా ఇంతే. ఇక్కడ ఉన్న భర్తల అందరి పరిస్థితి కూడా ఇంతే. నువ్వు వరల్డ్ కప్ గెలిచావా? లేదా? అనేది ఇక్కడ అసలు విషయమే కాదు' అని ధోని అన్నాడు. దీంతో అక్కడున్నవారంతా మ-రోసారి నవ్వులు చిందించారు.

## నా ఆశయం మాత్రం అదే..

**ఉమ్రాన్ మాలిక్**



ఉమ్రాన్ మాలిక్ అనగానే 150 కి.మీ. వేగంతో దూసుకొచ్చే బంతులు గుర్తుకువస్తాయి. బౌలింగ్‌లో మంచి పేస్ ఉన్న అతడు భారత జట్టులో మాత్రం ప్లేస్ కోల్పోయాడు. ఉమ్రాన్ మాలిక్ టీమ్‌ఇండియాకు ఆడి చాలా రోజులవుతోంది. ప్రస్తుతం అతడు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జమ్మూకశ్మీర్ తరఫున ఆడుతున్నాడు. ఈ సందర్భంగా అతడు తన ఆశయాన్ని వెల్లడించాడు. కచ్చితంగా తిరిగి భారత జట్టులోకి వస్తానని ఆశాభావం వ్యక్తం చేశాడు. 'నేను ఇప్పుడు మెరుగైన ప్రదర్శనలు చేస్తున్నా. కచ్చితంగా తిరిగి భారత జట్టులోకి వస్తా అనే విశ్వాసం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం నేను మాత్రమే 150 కిలోమీటర్ల వేగంతో బంతులు సంధించగల ను. స్లో బాల్స్ మీద కూడా కసరత్తు చేస్తున్నా. అలాగే యార్కర్లపై కూడా దృష్టిపెడుతున్నా. రెడ్ బాల్ క్రికెట్లో వీటిని ఆచరణలో పెడుతున్నా' అని ఉమ్రాన్ మాలిక్.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా జమ్మూకశ్మీర్, ఉత్తరప్రదేశ్‌ల మధ్య జరిగిన మ్యాచ్ అనంతరం అన్నాడు. 'సెలక్టర్లు నన్ను ఎప్పుడు జాతీయజట్టులోకి తీసుకుంటారనేది వారిష్టం. నేను మాత్రం ఇప్పుడు బాగా రాణిస్తున్నా. మరో విషయం ఏంటంటే అందరూ 150 కి.మీ. వేగంతో బౌలింగ్ చేయలేరు. ఆ వేగంతో బౌలింగ్ చేయాలంటే ఎంతో ధైర్యం ఉండాలి. నేను గత అయిదేళ్లుగా ఇదే వేగంతో బంతులు సంధిస్తున్నా' అని ఉమ్రాన్ మాలిక్ పేర్కొన్నాడు. ఉమ్రాన్ మాలిక్ ఇప్పటివరకు 10 వన్డేలు, 8 టీ20ల్లో టీమ్‌ఇండియా తరఫున 24 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. 2023లో వెస్టిండీస్ టూర్ తర్వాత నుంచి అతడు జాతీయజట్టుకు ఎంపిక కావడం లేదు. ఐపీఎల్‌లో అతడు ఇప్పటివరకు 29 వికెట్లు తీసుకున్నాడు.

## వాట్సాప్, టెలిగ్రాంలకు కేంద్రం కీలక ఆదేశాలు..

### సిమ్ ఉంటేనే సేవలు



వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అరట్టై వంటి కమ్యూనికేషన్ యాప్స్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. డివైజ్‌లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులను పనిచేసేలా చూడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూ నికేషన్స్ సూచించింది. టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగా యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలం దించే సంస్థలకు తాజాగా డాట్ ఈ ఆదేశాలు జారీ చేసింది. కొత్త నిబంధ నల ప్రకారం.. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలి కమ్యూనికేషన్ ఐడెంటిఫైర్ యూజర్ ఎంటింటీస్‌గా పేర్కొంటారు. ఆయా సంస్థలు తమ సేవలు తదుపరి 90 రోజుల పాటు సిమ్‌కార్డుతో అనుసంధానమయ్యేలా చూసుకోవా లి. ఒకవేళ యూజర్ వెబ్ బ్రౌజర్‌లో ఈ సేవలను ఉపయోగిస్తే.. సదరు ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరు గంటలకు లాగౌట్ అయ్యేలా చూడాలి. మళ్లీ సేవలు పొందాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. కమ్యూనికే షన్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూడడం ఈ రూల్ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం యాప్ ఇన్‌స్టలేషన్ సమయంలోనే సిమ్‌కార్డును ధ్రువీకరించుకుంటున్నారు. ఒకవేళ సదరు డివైజ్ నుంచి సిమ్‌కార్డు తొలగించినా, డీయాక్టివేట్ చేసినా సేవలు మాత్రం కొనసాగుతున్నాయి. దీంతో ఇతర దేశాల్లో ఉండే సైబర్ నేరగాళ్లు యాప్స్‌ను వినియోగించుకోవడం సాధ్యమవుతోంది. సిమ్ బైండింగ్ నిబంధనల వల్ల మోసపూరిత కార్యకలాపాలు తగ్గుతాయని సైబర్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వీటిని వాట్సప్, టెలిగ్రామ్ వంటి సంస్థలు ఎలా అమలు చేస్తాయో చూడాలి. ఎవరైతే డీయాక్టివేట్ అయిన సిమ్‌కార్డుతో వాట్సప్ వంటి యాప్స్‌ను వినియోగిస్తున్నారో వారు కూడా ఈ నిబంధనల వల్ల సేవలు పొందలేరు.




## ఉడాయ్ నుంచి కొత్త ఆధార్ యాప్

**భారత్ విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కొత్త ఆధార్ యాప్‌ను తీసుకొచ్చింది. తమ ఆధార్ వివరాలను ఫోన్‌లో స్మార్ట్‌గా సేవ్ చేసి పెట్టుకోవడం, అవసరమైన వివరాలను ఇతరులతో సులువుగా పంచుకోవడం కోసం ఈ యాప్‌ను తీసుకొచ్చింది. ఆండ్రాయిడ్ యూజర్లు గూగుల్ ప్లేస్టోర్ నుంచి, ఐఫోన్ యూజర్లు యాపిల్ స్టోర్ నుంచి దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఉడాయ్ ఎక్స్ వేదికగా తెలిపింది. ఈ యాప్ ద్వారా పేపర్‌లెస్ ఎక్స్‌పీరియన్స్ పొందొచ్చని పేర్కొంది.**

ఉడాయ్ నుంచి ఇప్పటికే ఎంఆధార్ పేరిట ఓ యాప్ అందుబాటులో ఉంది. దీనికి అదనంగా ఈ కొత్త యాప్‌ను తీసుకొచ్చారు. ఎం ఆధార్ తరహాలో దీంట్లో డిజిటల్ కార్డు డౌన్‌లోడ్, పీవీసీ కార్డు కోసం ఆర్డర్ చేయడం, ఇ-మెయిల్, మొబైల్ నంబర్ వెరిఫికేషన్, వర్చువల్ ఐడీ జనరేషన్ వంటి ఫీచర్లు ఏవీ ఉండవు. కేవలం మీ ఆధార్ వివరాలను భద్రపరుచుకోవడం, ఇతరులతో పంచుకోవడానికి ఉద్దేశించి మాత్రమే ఈ యాప్‌ను తీసుకొచ్చారు.

### కొత్త యాప్‌లో ఏమున్నాయ్?

ఆధార్ కార్డును ప్రతిసారీ వెంట తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా.. డిజిటల్‌గా అందుబాటులో ఉంచుకోవడానికి కొత్త ఆధార్ యాప్ ఉపయోగపడుతుంది. కుటుంబసభ్యుల ఆధార్ వివరాలన్నీ ఒకే డివైజ్‌లో పొందుపరచొచ్చు. ఫేస్ అథంటికేషన్ ఫీచర్ కూడా ఉంది. మీ కార్డు వివరాలను ఎవరితోనైనా షేర్ చేసుకోవాలన్నా ఈ యాప్ ద్వారా సులువు. ఆధార్‌లోని ఏయే వివరాలు పంచుకోవాలనుకుంటున్నారో వాటిని మాత్రమే ఎంపిక చేసుకునే సదుపాయం ఉంది. ఆధార్ బయోమెట్రిక్ వివరాలను లాక్ లేదా అన్‌లాక్ చేసుకునే వెసులుబాటూ ఉంది. మీ ఆధార్ వివరాలను చివరిసారిగా ఎక్కడ వినియోగించిందీ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.

### ఎలా వాడాలంటే?

- గూగుల్ ప్లేస్టోర్ లేదా, యాపిల్ స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.
- యాప్‌నకు అవసరమైన పర్మిషన్లు ఇవ్వండి. తర్వాత టర్మ్స్ అండ్ కండీషన్స్‌ను యాక్సెప్ట్ చేయండి.
- మీ ఆధార్‌తో అనుసంధానం అయిన మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయండి.
- ఫోన్ నంబర్ వెరిఫికేషన్ తర్వాత ఫేస్ అథంటికేషన్ పూర్తి చేయాలని మిమ్మల్ని అడుగుతుంది.
- వివరాలన్నీ నమోదు చేశాక సెక్యూరిటీ కోసం పిన్ సెట్ చేసుకోవాలి. ఆపై యాప్‌ను వినియోగించుకోవచ్చు.

## జియో ఖాతాలో మరో 20 లక్షల మంది

**దిల్లీ:** ఈ ఏడాది అక్టోబరులో రిలయన్స్ జియో కొత్తగా 19.97 లక్షల మంది మొబైల్ ఖాతాదారులను చేర్చుకుంది. దీంతో సంస్థ మొత్తం చందాదారుల సంఖ్య 48.47 కోట్లకు చేరినట్లు టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ గణాంకాలు స్పష్టం చేశాయి. ఇదే నెలలో ఎయిర్‌టెల్ వినియోగదారులు 12.52 లక్షలు పెరిగి 39.36 కోట్లకు చేరారు. బీఎస్ఎన్ఎల్ కూడా 2.69 లక్షల ఖాతాదారులను చేర్చుకుని, మొత్తం సంఖ్యను 9.25 కోట్లకు పెంచుకుంది. వొడాఫోన్ ఐడియా మాత్రం 20.83 లక్షల మంది ఖాతాదారులను పోగొట్టుకోవడంతో మొత్తం సంఖ్య 20.07 కోట్లకు పరిమితమైంది. మన దేశ మొత్తం టెలిఫోన్ చందాదారుల సంఖ్య 123 కోట్లకు పెరిగింది. ఇందులో వైర్‌లెస్ 118.4 కోట్లు కాగా.. వైర్‌లైన్ చందాదారులు 4.6 కోట్లు.

Printed, published and owned by **VELLENKI JAYAPAL REDDY**, printed at **M/s KAKATIYA PRINTERS**, H-No: 24-91/72/1, Block No. 29, Plot Nos 72, 73 and 74, Lakshminarayana Nagar IDA Uppal, Uppal Mandal, Medchal-Malkajgiri Dist, Telangana-39, Published at H-No: 3-125/92/86, Anaghapuri Colony, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri Dist, Telangana- 92, Editor: **VELLENKI JAYAPAL REDDY**, Cell No: **9346984911, 9133445456**, RNI NO: TELTEL/2023/84471, website: www.nedudailynews.com, e-mail: vellenkijayapalreddy@gmail.com